www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 143 | ఆదివారం, ఫిబ్రవరి 11 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

**విలేకరులు కావలెను**

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే




# రూ.2,75,891 కోట్లు

- రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం
- రూ.29,669 కోట్ల మూలధన వ్యయం
- ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు
- వ్యవసాయానికి రూ.19.746 కోట్లు
- ఐటీ శాఖకు రూ.774 కోట్లు
- పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు
- విద్యా రంగానికి రూ.21,389 కోట్లు
- మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు
- వైద్య రంగానికి రూ.11,500 కోట్లు
- ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు
- గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,
- మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు
- బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు
- విద్యారంగానికి రూ.21389 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు
- యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లు
- వైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్
- గృహ జ్యోతికి రూ.2418కోట్లు
- విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు
- త్వరలో 15వేల మంది కానిస్టేబుళ్ళ నియామకాలు
- ఆరు గ్యారంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయింపు
- త్వరలోనే రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ



**హైదరాబాద్,ఫిబ్రవరి10(క్విక్ టుడే) :** తెలంగాణలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్ల అంచనాలతో ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్ ను అసెంబ్లీలో ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. రూ.2,01,178 కోట్ల రెవెన్యూ వ్యయం, రూ.29,669 కోట్ల మూలధన వ్యయంతో కొత్త ప్రభుత్వ తొలి పద్దును ప్రతిపాదించారు. మార్పు కోరుతూ తెలంగాణ ప్రజలు స్వేచ్ఛను సాధించుకున్నారని.. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి తెలిపారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించే స్ఫూర్తితో బడ్జెట్‌ను ప్రతిపాదించినట్లు వివరించారు. గత ప్రభుత్వ పథకాలు గొప్ప.. అమలుకు దిబ్బ అన్నట్లుగా ఉండేవన్నారు.నీళ్లు,



నిధులు, నియామకాలు అనే మూడు అత్యంత ప్రధానమైన అంశాలను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన పెంచడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధిస్తామన్నారు. గత పాలకులు ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారు. ప్రణాళిక లేకుండా, హేతుబద్ధత లేకుండా వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాళ్లుగా మారాయి. అయితే ప్రణాళికాబద్ధమైన ఆలోచనలతో, సహేతుకమైన కార్యచరణతో ఈ సవాళ్లను అధిగమిస్తామన్నారు. దుబారా వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుందన్నారు భట్టి. కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్ధకమైన ఆస్తులు పెంచుకుటూ వాటిని తెలంగాణ ప్రజలకు

మిగతా 4లో...

---

మేడిగడ్డ అక్రమాలపై

# న్యాయవిచారణ

- సచివాలయం, అమరవీరుల స్థూపం అక్రమాలపైనా విచారణ
- విచారణ తరవాత చర్యలు తప్పవు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేంవత్ రెడ్డి



**హైదరాబాద్,ఫి బ్రవరి 10(క్విక్ టుడే) :** మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ జరిపిస్తమని,విచారణ తర్వాతే చర్యలుంటాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశ పెట్టిన తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. గత ప్రభుత్వం మాదిరి తాము అబద్దాల బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వనికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయం చేయని భూములకు కూడా రైతుబంధు వెళ్తుందన్నారు. బీఏసీకి హారీష్ రావును అనుమతించని అంశంపై రేవంత్ రెడ్డి స్పందించారు. బిఏసీ కి హాజరయ్యే పేర్లను బీఆర్ఎస్సే ఇచ్చిందని.. అందులో ఎవరి పెరు ఉంటే వారిని పిలుస్తారన్నారు. హరీష్ రావు అర్ధంపర్ధం లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. గతంలో బీఏసీ లో

మిగతా 4లో...

---

బుడ్డరఖాన్‌ల రేవంత్

# మాటలు

- బడ్జెట్ నిరాశ కల్పించిందన్న కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి10(క్విక్ టుడే):** తెలంగాణ సర్కారు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్ లో మాత్రం కేవలం రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని



మిగతా 4లో...

---



అన్నదాతలకు భరోసా ఇవ్వని

# బడ్జెట్

- బడ్జెట్‌పై హరీష్ రావు పెదవి విరుపు

**హైదరాబాద్,ఫిబ్రవరి10(క్విక్ టుడే) :** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ తీవ్ర నిరాశ పరిచిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... ప్రజాపాలన

మిగతా 4లో...

---



- ఆర్టికల్ 370 తొలగింపుతో పూర్తి రాజ్యాంగం ఆవిష్కృతం
- రిఫామ్, పర్‌ఫామ్, ట్రాన్స్‌ఫామ్ లక్ష్యంగా ఐదేళ్ల పాలన
- పార్లమెంట్‌లో చివరి రోజు ప్రధాని మోడీ ప్రసంగం

ఐదేళ్లలో దేశం అనేక రంగాల్లో

# అభివృద్ధి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10(క్విక్ టుడే) :** ఈ ఐదేళ్ల కాలంలో దేశంలో ఎన్నో రంగాల్లో అభివృద్ధి సాధించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ సమావేశాల చివరిరోజు సందర్భంగా లోక్‌సభలో ప్రధాని ప్రసంగించారు. ఈ సమావేశాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఆర్టికల్ 370ను తొలగించడం ద్వారా రాజ్యాంగం పూర్తిగా ఆవిష్కృతమైందని ప్రధాని మోదీ అన్నారు. తద్వారా జమ్మూ కశ్మీర్ ప్రజలకు సామాజిక న్యాయం అందించగలుగుతున్నామని అన్నారు. జీ-20కి అధ్యక్షత వహించే అవకాశం భారత్‌కు దక్కిందని, వ్యవస్థలు మారినా దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తి ఎప్పుడూ మారదని చెప్పారు. కరోనా సమయం లో కూడా దేశ కార్యక్రమాలు ఆగిపోనివ్వలేదని దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించారని కొనియాడారు. ఆ సమయంలో ఎంపీలు సైతం తమ నిధులను వదులుకున్నారని పేర్కొన్నారు. అందుకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దేశానికి మరోసారి తీర్మానాలను జాతి పాదాల చెంత అంకితం చేసే అవకాశం వచ్చింది. ఈ ఐదేళ్లు దేశంలో జరిగిన సంస్కరణలు, పనితీరు, పరివర్తనలతో కొత్త

మిగతా 4లో...

---

రామమందిర నిర్మాణం

# ప్రతి ఒక్కరి ఆకాంక్ష

- ప్రతి తరలంలోనూ పోరాడుతూనే ఉన్నాం
- సుప్రీం తీర్పు..అయోధ్య నిర్మాణంలో కల సాకారం
- జనవరి 22 వేల సంవత్సారాల పాటు చరిత్రలో నిలుస్తుంది
- రాముడు లేని దేశాన్ని ఊహించుకోలేము
- పార్లమెంట్‌లో అయోధ్యపై చర్చలో అమిత్ షా



వివరాలు 4లో

# కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగనివ్వం

## కృష్ణా ప్రాజెక్టులను తిరిగి రాష్ట్ర పరిధిలోకి తేవాల్సిందే.. 13న నల్లగొండలో నిర్వహించనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన జగదీశ్‌రెడ్డి

**నల్గొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (క్విక్ టుడే):** కృష్ణా ప్రాజెక్టు తిరిగి రాష్ట్ర పరిధిలోకి లేకపోతే కాంగ్రెస్ నాయకులను గ్రామాలలో తిరగనియ్యమని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం మర్రిగూడ బైపాస్ రోడ్ లో ఈనెల 13న కృష్ణ జలాల



సాధన కోసం, నల్లగొండలో నిర్వహించనున్న బి ఆర్ ఎస్ భారీ బహిరంగ సభ స్థలాన్ని నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నల్గొండ దద్దరిల్లేలా ఈనెల 13న సభ నిర్వహిస్తాం అని, ఈ సభకు కేసీఆర్ స్వయంగా హాజరై కాంగ్రెస్ నిర్వాకాన్ని ఎండగడుతారు అన్నారు. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ నేతలు దుర్భాశలాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి లాంటోడు ఆఫ్ నాలెడ్జ్ వ్యక్తి అని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గుర్తులు చేరిపేస్తాం అంటున్న రేవంత్ రెడ్డి నీచ సంస్కృతీ అర్థం అవుతుందని అన్నారు. నిజంగానే కేసీఆర్ గుర్తులు ఇవాళ మాయం అవుతున్నాయని దుయ్య బట్టారు. 24 గంటల కరంట్ కేసీఆర్ గుర్తు, ఇవ్వాళ 24 గంటల కరంట్ మాయం అయింది అని అన్నారు.రైతు బంధు డబ్బులు కేసీఆర్ చిహ్నం.. అది ఇవ్వాళ మాయం చేశారు.. రైతు బంధు డబ్బులు అడిగితే చెప్పుతో కొడతాం అంటున్నారు కాంగ్రెస్ వాళ్లు... నిరంతర మంచి నీటి సరఫరా కేసీఆర్ గుర్తు.. ఇవ్వాళ నీళ్లు రావడం లేదు కేసీఆర్ గుర్తు చేరిగిపోయింది.. ఇలాంటి దొంగల చేతికి ఇవ్వాళ తెలంగాణ పోయింది.. దౌర్భాగ్యం.. అన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ సభ ద్వారా తెలంగాణ ప్రజలకు తెలియజేయునున్నారు. సభా స్థలాన్ని పరిశీలించిన వారిలో నాయకులు మాజీ ఎమ్మెల్యేలు, గ్యాదరి బాలమల్లు, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య జీవన్ రెడ్డి సభ సమన్వయకర్త రవీందర్ సింగ్ డాక్టర్ చెరుకు సుధాకర్, పల్లె రవికుమార్ గౌడ్ మాజీ నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ జెడ్పిటిసీ తండు సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ వస్తున్నారంటూ హడావిడి

## చివరకు రావడం లేదని తేల్చేసిన నేతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. విపక్ష నాయకుని హోదాలో తొలిసారిగా శనివారం అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానున్నారని బీఆర్ఎస్ వర్గాలు ప్రచారం చేశాయి. కానీ బడ్జెట్ ప్రసంగానికి కూడా ఆయన దూరంగా ఉన్నారు. బడ్జెట్ ప్రసంగం తర్వాత అసెంబ్లీ, శాసన మండలి వాయిదా పడ్డాయి. సోమవారం కీలకమైన నీటి ప్రాజెక్టుల అంశంపై చర్చ జరగనుంది. ఆ రోజున కేసీఆర్ సభకు హాజరవుతారా లేదా అన్నది స్పష్టత లేదు. పదమూడో తేదీన నల్లగొండలో బీఆర్ఎస్ భారీ బహిరంగసభ ఏర్పాటు చేసింది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారని బీఆర్ఎస్ రాష్ట్రంపై పోరాటం ప్రారంభించింది. రేవంత్ రెడ్డి తాము ఎలాంటి ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించలేదని..బీఆర్ఎస్ హయాంలోనే కొన్ని ప్రాజెక్టులు ఇచ్చారని చెబుతోంది. బీఆర్ఎస్ రాజకీయ. పోరాటానికి కౌంటర్ గా.. మేడిగడ్డ వద్దకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను తీసుకెళ్లి .. ప్రాజెక్టులో అవినీతి, బ్యారేజీ కుంగిపోవడం వంటి అంశాలను వివరించాలని అనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకాకపోవడంతో సీఎం రేవంత్ తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు గుప్పించారు. ప్రతిపక్ష నేత హోదాలో ఉండి బీఏసీ సమావేశానికీ వెళ్లలేదు. తొలి రోజు గవర్నర్ ప్రసంగానికి ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరు కాకపోవడం అసెంబ్లీని అవమానించడమేనన్న విమర్శలను కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం కేసీఆర్ తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమీక్షా సమావేశానికి వెళ్లిన కేసీఆర్ అసెంబ్లీ సమావేశానికి ఎందుకు రాలేదని అధికార పక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ మీటింగ్ కు వెళ్లినప్పుడు సహకరించిన ఆరోగ్యం అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడానికి సహకరించదా..? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. నిజానికి బీఏసీ సమావేశానికి కేసీఆర్, కడియం శ్రీహరి హాజరవుతారని ఆ పార్టీ నేతలు పేర్లు ఇచ్చారు. దీంతో ఆయన హాజరవుతారని అనుకున్నారు. కానీ సమావేశానికి మాత్రం ఆయన స్థానంలో హరీశ్ రావు వెళ్లారు. నిబంధనల ప్రకారం ముందు పేర్లిచ్చిన వారే రావాలని మంత్రి శ్రీధర్ బాబు సమాధానమివ్వగానే ఆయన వెనుదిరిగారు. కావాలనే కేసీఆర్ బదులు హరీశ్ ను పంపారని విమర్శలు వచ్చాయి.

# కూలిన షోరూమ్ బిల్డింగ్ పైకప్పు

## 8 కొత్త హోండా బైకులు ధ్వంసం

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** రంగారెడ్డి జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. బిల్డింగ్ పైకప్పు ఊడి హోండా షోరూంలో పడ్డాయి. సిబ్బంది భయాందోళనతో బయటకు పరుగుతీశారు. అక్కడే ఉన్న కొత్త బైకులు ధ్వంసం అయ్యాయి. వివరాల్లోకి వెళితే శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గణెళిష్ కాంప్లెక్స్ భవనం నిర్మించి దాదాపు 40 ఏళ్ల అయ్యింది. బిల్డింగ్ పాత పడటంతో సరైన మరమత్తులు లేక శిథిలావస్థకు చేరింది. బిల్డింగ్ లోని గ్రౌండ్ ఫ్లోర్ లో ఉన్న హోండా షోరూంలో ఒక్కసారిగా పైకప్పులు ఊడిపడ్డాయి. షోరూంలోని 8 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సిబ్బంది వెంటనే బయటకు పరుగులు తీశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది.

# మున్సిపల్ కార్మికులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

## కమిషనర్ కు కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమ్మె నోటీసు

**నల్లగొండ,. ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :** కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా, కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టిన ఫిబ్రవరి 16 సమ్మెలో మున్సిపల్ కార్మికులు పాల్గొంటారని, నల్గొండ మున్సిపల్ కమిషనర్ కు శనివారం మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక సంఘాల జె.ఏ.సి నాయకులు మాట్లాడుతూ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యతలను పరోక్షంగా పెద్దపెద్ద కంపెనీల పరం చేస్తున్నారని ఆరోపించారు. కోట్లాది రూపాయలు ప్రజల సొమ్ము కంపెనీల పరం అవుతుందని అన్నారు. 11వ పిఆర్సి చైర్మన్ సిఫారసుల చేసిన వేతనాలు జీవో నెంబర్ 60 ప్రకారం 19,000 ,22,500 ,31,000 కేటగిరీల వారిగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని దహన సంస్కారాలకు రూ.30 వేలు ఇవ్వాలని కోరారు. ఆదివారాలు పండగ సెలవులు ఎనిమిది అమలు చేయాలని, వాటర్ వర్క్స్ విభాగంలో కూడా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల రక్షణ కోసం జరుగుతున్న ఫిబ్రవరి 16 సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, ఐ ఎన్ టి యూ సి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినోద్దీన్ , సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐ ఎన్ టి యు సి జిల్లా ఉపాధ్యక్షులు అవుట రవీందర్, మున్సిపల్ జిల్లా కార్యదర్శి సుంకిశాల వెంకన్న, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, జె ఏ సి నాయకులు పందుల లింగయ్య, సంతోష్, ఎండి లతీఫ్, మాదారం భాస్కర్, ఏ శ్రీదేవి, కె.ధనమ్మ, జి జానమ్మ, పెరిక కళ్యాణ్, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలి

## -వెల్ఫేర్ బోర్డు రక్షణ కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె -సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య

**నల్లగొండ. ఫిబ్రవరి 10. ( క్విక్ టుడే) :**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలు నిరసిస్తూ 1996 కేంద్ర వెల్ఫేర్ బోర్డు చట్టం రక్షణ కోసం కోసం ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, ఐ ఎన్ టి యూ సి జిల్లా కార్యదర్శి సుంకిషాల వెంకన్న, భావన నిర్మాణ కార్మిక సంఘాల పట్టణ అధ్యక్షులు సలివొజు సైదాచారి, శాంబిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవన్లో భాను నిర్మాణ కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణంలో వాడే ఇసుక, ఇటుక సిమెంటు, స్టీలు, పెయింట్ తదితర ముడి సరుకుల ధరలను నియంత్రించాలన్నారు.



1998 సెస్సు చట్టం ప్రకారం సెస్సునిధులను సమర్ధవంతంగా వసూలు చేసి, వాటిని కొత్త సంక్షేమ పథకాల కోసం నిర్మాణరంగ కార్మికులకు ఖర్చు చేయాలన్నారు. అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు వెంటనే ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న నష్టపరిహారాలకు తక్షణమే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక శాఖలో బ్రోకర్ల వ్యవస్థను నిర్మూలించాలన్నారు. అర్హులైన కార్మికులకే నష్టపరిహారాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రమాద మరణానికి 10 లక్షల రూపాయలు పెంచాలన్నారు, సహజ మరణానికి ఐదు లక్షలకు పెంచాలన్నారు. ప్రసూతి పెళ్లి కానుకకు లక్ష రూపాయలకు పెంచాలన్నారు. వెల్ఫేర్ బోర్డు నుండి అక్రమంగా దారి మళ్లించిన 1005 కోట్లరూపాయలను మరియు బీసీ బందుకు కేటాయించిన 250 కోట్లను తిరిగి బోర్డులో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న %ూూూ, ాూజూ, ఐజూ%, జూనియర్ సీనియర్ అసిస్టెంట్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఫిబ్రవరి 16 సమ్మె సందర్భంగా పట్టణంలోని అన్ని అడ్డాలలో విస్తృతంగా 12 13 14 తేదీలలో కరపత్రాల పంపిణీ చేయాలని, 14 వ తేదీ సాయంత్రం బైక్ ర్యాలీ 16 సమ్మె సందర్భంగా పెద్ద గడియారం సెంటర్లో జరిగే సభలో భవనిర్మాణ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ (సిఐటియు ,ఏఐటీయూసీ, బి ఆర్ టి యు ,ఐ ఎన్ టి యు సి) నాయకులు అద్దంకి నర్సింహ్మా, గుండె రవికుమార్ ఎనమల్ల వెంకటేశం కత్తుల సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాల మహిళల డబ్బు బ్యాంకులో బలవంతంగా డిపాజిట్ ఎందుకు?

## - పావలా వడ్డీ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదు - ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

**నల్లగొండ, ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :** పొదుపు సంఘాల మహిళల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు అఖిల భారత ప్రజాతంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. శనివారం దొడ్డి కొమురయ్య భవనంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం చేనబోయిన వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు పైసా పైసా కూడబెట్టి దినదినం అభివృద్ధి చెందాలని ప్రయత్నాలు చేస్తుంటే బ్యాంకులో బలవంతంగా డిపాజిట్లు చేయించడం ఏమిటని ? వెంటనే డిపాజిట్లు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వకపోగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని అన్నారు. మహిళలను లక్షాధికారులను చేస్తామన్న ప్రభుత్వాలు పొదుపు సంఘ మహిళల సమస్యలు పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అన్నారు. పొదుపు మహిళల పిల్లలకు స్కాలర్షిప్స్ సౌకర్యం గతంలో ఇచ్చేదని నేడు అది లేదని వెంటనే స్కాలర్షిప్ మంజూరు



చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సమ భావన సంఘాలకు బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొల్పారని మంచి నీరైన దొరకడం లేదు కానీ బ్రాండ్ విస్కీలు దొరుకుతున్నాయని అన్నార. జిల్లా వ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచి బెల్ట్ షాపులు రద్దు అయ్యేవరకు పోరాడతామన్నారు. మునుగోడు తరహాలో బెల్ట్ షాపులను రద్దు చేయాలని, ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళలపై అనేక పద్ధతులలో దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు పెరిగిపోతున్నాయని పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు మద్యం గంజాయి డ్రక్స్ నియంత్రించడానికి జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఐద్వా ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ , జిల్లా ఆఫీసు బేరర్స్ తుమ్మల పద్మ భూతం అరుణ కుమారి పాదురి గోవర్ధన, జిల్లా కమిటీ సభ్యులు చనగని సైదామ్మ గోలి వెంకటమ్మ ఎండి సుల్తానా.తంగెళ్ళ నాగమణి, బూరుగు కృష్ణవేణి కడకంచి అందాలు, పాల్గొన్నారు.

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి

88864 60073
81259 72476

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కంకణాల శ్రీధర్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నల్గొండ జిల్లాకు చెందిన కంకణాల శ్రీధర్ రెడ్డి నియమితులైనారు. కంకణాల శ్రీధర్ రెడ్డి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. ఇటీవల కాలంలోనే కంకణాల శ్రీధర్ రెడ్డి నుండి బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షునిగా నాగం హర్షిత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. కంకణాల శ్రీధర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా జిల్లా నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# నల్లగొండ డి పి ఆర్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లు



**నల్లగొండ, ఫిబ్రవరి 10 ( క్విక్ టుడే) :**

నల్లగొండ డి పి ఆర్ ఓ గా వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ పని చేస్తున్న శ్రీనివాస్ మహబూబ్నగర్ బదిలీపై వెళ్లారు. నల్లగొండ డి పి ఆర్ ఓ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి ని మర్యాదపూర్వకంగా కలిసి బొకేని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# గృహజ్యోతి పథకం కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి

### దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన తుంగతుర్తి రవి




**మేడిపల్లి, క్విక్ టుడే :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో గృహజ్యోతి పథకం కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అమలులో భాగంగా పీర్జాదిగూడలోని మేడిపల్లి తహసీల్దార్ ఆఫీస్ వద్ద ప్రజలు చేసుకుంటున్న దరఖాస్తును ఆయన శనివారం పరిశీలించారు. అధికారులు ఏర్పాటు చేసిన దరఖాస్తు స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. లబ్ధిదారుల దరఖాస్తులను స్వీకరించడంలో ఆలస్యం చేయకుండా వెంటనే స్వీకరించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ముదిగొండ రమేష్, పవన్ గౌడ్, నాగేష్, సురేందర్ రెడ్డి, వంగూరి పరమేష్, సోమయ్య, దేవరాజ్, చందపాషా, కరీం తదితరులు పాల్గొన్నారు.

# కేటాయించిన బడ్జెట్ అంకెలను ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

**నల్లగొండ, ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :** గత ప్రభుత్వం మాదిరిగా కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్లో వెనుకబడిన ప్రాంతాలను విస్మరించినట్లుగా ఉన్నదని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై ఉన్న చిత్తశుద్ధి మిగిలిన సమస్యలపై లేదన్నారు. రుణమాఫీ రైతుబంధు రైతు భరోసా ఎప్పటి వరకు ఏ రకంగా అమలు చేస్తారో నిర్దిష్టంగా బడ్జెట్లో పేర్కొనలేదన్నారు. గతంలో మహిళా పొదుపు సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ తో పాటు పావలా వడ్డీ రుణాలు ఎప్పటి వరకు ఇస్తారో కూడా చెప్పలేదన్నారు. ముఖ్యంగా సాగునీటి రంగంలో పెండింగ్లో ఉన్న శ్రీశైలం సొరంగం మార్గాన్ని పూర్తి చేయడానికి ఎక్కువ నిధులు కేటాయించి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గానికి 3500 గృహ నిర్మాణాలు చేపడితే ఇండ్లు లేని నిరుపేదలవి ఎప్పటి వరకు పూర్తవుతాయని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి దళిత, గిరిజన, మైనార్టీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వ ప్రవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయుటకు ఆరోగ్యశ్రీలో చేర్చాలి. గ్రామీణ పేదలను ఆదుకొనడానికి ప్రభుత్వం తగినన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారా అభివృద్ధి సాధ్యం అన్నారు. మొత్తంగా బడ్జెట్ను పరిశీలిస్తే రాబడికి పోబడికి తేడా ఉందన్నారు. ఖర్చులకు తగ్గట్లుగా ఆదాయం ఏరకంగా సమకూర్చుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. గత ప్రభుత్వం లాగా అంకెల్లో కేటాయింపులు చేసి ఖర్చులు పెట్టలేదన్నారు. అలా జరగకుండా ఈ ప్రభుత్వం జాగ్రత్త వహించాలని చెప్పారు. నిర్దిష్టంగా బడ్జెట్ను ప్రజాసంక్షేమానికి, ప్రజల అవసరాల తగ్గట్టుగా కేటాయించేందుకు ప్రజలు నిర్మాణాత్మక పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.



## భేటీ బచావో.. బేటి పడావో..

# దేశంలో నరేంద్ర మోడీ హటావో

### ఎస్ ఎఫ్ ఐ ఆలిండియా గర్ల్స్ కార్యదర్శి దీప్సితాథార్

**నల్లగొండ, ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :** భేటీ బచావో బేటి పడావో దేశంలో నరేంద్ర మోడీ హటావో అని ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా గర్ల్స్ కార్యదర్శి దీప్సితా థార్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ సందర్భంగా నల్గొండ పట్టణ కేంద్రంలో విద్యార్థినులతో ర్యాలీ నిర్వహించి క్లాక్ టవర్ సెంటర్లో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా అఖిల భారత గర్ల్స్ కార్యదర్శి దీప్సితాదార్ హాజరై మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై వివక్షత రోజు రోజుకు పెరిగి పోతుంది. విద్యార్థులు, మహిళలపై అత్యాచారాలు చేసి మానభంగాలు చేసిన వారికి జైల్లో పెట్టకుండా ఇలాంటి వారికి జైలు నుండి విడుదలయ్యేటప్పుడు బిజెపి బ్రహ్మరథం పడుతుంది. నరేంద్ర మోడీ భేటీ పడావో బేటి బచావో అంటునే ఆడపిల్లలపై చెప్పరాని వివక్షత చూపుతున్నారు. బిజెపి పరిపాలిస్తున్న రాష్ట్రాలలో హిందూ, ముస్లిం మతత్వ ప్రచారాలు విద్యా సంస్థలలో ప్రేరేపిస్తున్నారు. బిజెపి ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేసే విధంగా విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ జాతీయ విద్యా విధానం పూర్తిగా పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారనుందన్నారు. ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ ఎల్ మూర్తి తాళ్ళ నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్సిటీలలో విద్యార్థినులు చాలా కాలంగా వారి హక్కుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘం ఎస్ ఎఫ్ ఐ మాత్రమే. తెలంగాణ రాష్ట్రంలో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ పైన తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పరీక్షల సమయంలో విద్యార్థులు ఇబ్బందులకు గురి కాకుండా ఉండాలంటే పరీక్షల సమయంలో నాణ్యమైన భోజనం పెట్టే విధంగా చూసి విద్యార్థినులకు మేలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. విద్యార్థులను మానసిక వేదనకు గురి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ తెలంగాణ గర్ల్స్ కన్వీనర్ పూజ మమత నల్లగొండ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కావ్య, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ డీవైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్ గర్ల్స్ నాయకురాలు రేణుక స్పందన ప్రసన్న మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, శంకర్, బుడిగ వెంకటేష్, రమావత్ లక్ష్మణ్ సైదా నాయక్ కోరే రమేష్, సంపత్, వీరన్న, రవి, జగదీష్ శివ అంజలి, బిందు, మాధవి, దేవి, మౌనిక, ఐశ్వర్య, ఉమా తదితరులు పాల్గొన్నారు.




# 60 ఏళ్ల కాంగ్రెస్ విధ్వంస పాలనను సరిచేసింది కేసీఆరే

### మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :**

60 ఏళ్ల కాంగ్రెస్ విధ్వంస పాలనను సరిచే తెలంగాణను కేసీఆర్ ముందుకు తీసుకుపోయారని మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. ఈనెల 13వ తేదీ మర్రిగూడ బైపాస్ రోడ్ లో జరగనున్న బి ఆర్ ఎస్ పార్టీ భారీ రైతు బహిరంగ సభ విజయవంతం చేయాలని మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో... ఏర్పాటుచేసిన, నల్లగొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. 60 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ విధ్వంస పాలను సరిచేస్తూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగిందని., తెలంగాణ కోసం కొట్లాడింది నీళ్లు, నిధులు, నియామకాల కోసమేనని అన్నారు. కృష్ణా నీటిలో మన వాటా తేల్చకుండా, ప్రాజెక్ట్ లను, కేఆర్ఎంబీకు అప్పజెప్పడం అంటే, ప్రాజెక్టులపై హక్కులను కోల్పోవడమేనని అన్నారు. ఆఖరికి మంచినీటికి కూడా మనం సొంతంగా వాడుకునే హక్కు ఉండదని, అధికారం కేంద్ర ప్రభుత్వం చెప్పు చేతుల్లోకి పోతుందని, మన అవసరాలకు నీటిని వాడుకునే అవకాశముండదని, ఇది తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తుందన్నారు. అనుభవం లేని ముఖ్యమంత్రి మంత్రులు, అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, సీనియర్లు అనుభవజ్ఞుల సలహాలు తీసుకోకుండా, కె ఆర్ ఎం బి మీద సంతకాలు చేసి, ప్రశ్నించిన మనమీద ఎదురు దాడి చేస్తున్నారని విమర్శించారు. రైతాంగానికి జరిగిన ఈ అన్యాయాన్ని ఎదిరించి రైతులను చైతన్య పరచడం కోసం నల్లగొండలో కేసీఆర్, రైతు సభను ఏర్పాటు చేస్తున్నారని, రైతులను జాగృతపరిచి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల కళ్ళు తెరిపించుట కోసం భారీ ఎత్తున రైతు లోకం కదలి రావాలని పిలుపునిచ్చారు. మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ మూడు ఉమ్మడి జిల్లాలకు సంబంధించి ఈ సభను నల్లగొండలో ఏర్పాటు చేస్తున్నారన్నారు. స్థానిక నాయకులు రైతులందరూ కూడా, ఒక సవాలుగా స్వీకరించి,పెద్ద ఎత్తున రైతులను సమీకరించాలని ఈ సందర్భంగా స్థానిక నాయకులను కార్యకర్తలను కోరారు. ఇంకా ఈ సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి , నల్లగొండ నియోజకవర్గం పార్టీ పరిశీలకులు వరంగల్ మాజీ మేయర్ రవీంద్ర సింగ్.. మాజీ ఆర్ఓ శరణ్య రెడ్డి, కనగల్ ఎంపీపీ ఎస్కే కరీం పాషా జెడ్పీటీసీ చిట్ల వెంకటేశం, తిప్పర్తి మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, నల్లగొండ మాజీ ఎంపీపీ నారాబోయిన భిక్షం, సింగిల్ విండో చైర్మన్లు, వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బకరం వెంకన్న, తిప్పర్తి కనగల్ నల్లగొండ మండల పార్టీ అధ్యక్షులు.. పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగోని యాదయ్య దేప వెంకట్ రెడ్డి.. పట్టణ పార్టీ అధ్యక్షుడు బోనగిరి దేవేందర్.. పలువురు ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు కమిటీలు అనుబంధ సంఘాలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో

# ఘనంగా కొనసాగుతున్న పూజలు

**నల్లగొండ. ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :** నల్లగొండ పాతబస్తీ శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం 4వ రోజు పూజా కార్యక్రమాల్లో భాగంగా ఉదయం మండప దేవత పూజలు, హెూమాలు నిర్వహించారు. 18 అడుగుల అభయాంజనేయ స్వామి ఏకశిలా విగ్రహానికి మహాస్నాపనము, 36 జలాలు, ధాన్యాలతోని స్వామివారికి అభిషేకము మహాస్నాపనము చేశారు, సాయంకాలం సూర్య నమస్కారాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే గొప్ప పండితుడు వంటికాలు పైన సూర్య నమస్కారం చేసేటటువంటి వారు జక్కయ్యపల్లి జగన్నాథ శాస్త్రి వారి ఆధ్వర్యంలో సూర్య నమస్కారాలు చేశారు. హనుమంతుని గురువు సూర్యనారాయణ స్వామి కాబట్టి హనుమంతునికి ప్రీతిగా సూర్య నమస్కారాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అనంతరం దాన్యాధివాసా కార్యక్రమం నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం 11 గంటల 25 నిమిషాలకు యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తారు. పట్టణ ప్రజలందరూ సోమవారం జరగబోయే కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని దేవులపల్లి నాగరాజు శర్మ కోరారు. శనివారం జరిగిన పూజా కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు, దేవాలయ శాశ్వత అధ్యక్షులు, వేనేపల్లి లక్ష్మణరావు, అధ్యక్షులు బైరగోని రాజయ్య, ప్రధాన కార్యదర్శి బండారు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# శాసనమండలి చైర్మన్ "గుత్తా"కు బడ్జెట్ ప్రతులను అందజేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 10 (క్విక్ టుడే) :** తెలంగాణ శాసన మండలి, శాసన సభలో శనివారం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని శాసన మండలిలోని తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి, బడ్జెట్ ప్రతులను తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ వ్యవహారాల శాఖమంత్రి శ్రీధర్ బాబు, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామ క్రిష్ణా రావు , తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా" నరసింహా చార్యులు ,ఫైనాన్స్ డిపార్ట్మెంట్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రెటరీ కృష్ణ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



# అందమైన హారంలా మూసీ

### అభివృద్ధికి వేయికోట్లు ప్రతిపాదనలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,75,891 కోట్లతో మంత్రి భట్టువిక్రమార్క బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఇందులో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెడలో అందమైన హారంలా మూసీ నదిని తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంటు ప్రాజెక్టులో భాగంగా పాదచారుల జోన్లు, పీపుల్స్ ఎ÷–లాజాలు, ఓల్డ్ సిటీలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు, చిల్డన్స్ర్ థీమ్స్ పార్కులు, ఎంటర్టైన్మెంట్ జోన్లు అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ నదిని, నదీ తీరాన్ని ఒక పర్యావరణహిత పద్ధతిలో సమగ్ర ప్రణాళికతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సాంస్కృతిక కట్టడాల పరిరక్షణ కూడా ఇందులో భాగంగా అమలు చేస్తామని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

# మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ

ఎలాంటి నిర్ణయాలు ఉన్నాయో అవి అమలు అవుతున్నాయన్నారు. తన భాషపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శల్ని రేవంత్ తిప్పి కొట్టారు. తెలంగాణ భాషనే మాట్లాడుతున్నానన్నారు. అబద్ధాల ప్రాతిపదికన బడ్జెట్ పెట్టి దంచుకోలేదు..వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్ పెట్టాం. అబద్ధాలు చెప్పితే దాన్ని కప్పిపుచ్చుకోవడానికి సంవత్సరం అంతా అబద్ధాలు చెప్పాలన్నారు. మిత్తి కట్టలేకనే రైతులు అవమానంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కమిషన్ల కోసం టెండర్లు పిలిస్తే గత ప్రభుత్వం లాగే అవుతుందన్నారు. రుణమాఫీచేస్తామని.. స్పష్టం చేశారు. అభివృద్ధిలో ఏ పార్టీ ఎమ్మెల్యేలను అయినా కలుపుకుని పోతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇరిగేషన్ పై సభలో శ్వేతా పత్రం ఇరిగేషన్ మంత్రి విడుదల చేస్తారని ప్రకటించారు. అమరవీరుల స్థూపం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలపై విచారణ జరిపిస్తాం. విజిలెన్స్ విచారణ జరిపాం. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయన్నారు. మేడిగడ్డకు వెళ్లామని సభ్యులందరినీ ఆహ్వానించామని.. 13న బీఆర్ఎస్ వాళ్లకి మీటింగ్ ఉంటే ఒకరోజు ముందు వెనక వెళదాం అన్నా మేం రెడీ అని ప్రకటించారు. పదేండ్లు అయినా కేసీఆర్ బడ్జెట్ అంచనా వేయడం రాలేదు. వాస్తవానికి అనుగుణంగా బడ్జెట్ ప్రిపేర్ చేసినందుకు భట్టి కి అభినందనలు తెలిపారు. ఇరవై మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ లో చేరుతారని జగ్గారెడ్డి చే సినవ్యాఖ్యలపై రేవంత్ స్పందించారు. బిఆరెస్ ఎమ్మెల్యే ల చేరిక పై జగ్గారెడ్డి మాకు చెప్పలేదన్నారు. చెబితే అధిష్ఠానం తో మాట్లాడుతామన్నారు. ఎవరైనా సీఎంను కలవవొచ్చని.. వారిపై వాళ్ల పార్టీలో అనుమానం ఉంటే తాను ఏమీ చేయలేనన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి వరుసగా సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వెలికి తీయడంపై ఆయన ఫోకస్ పెట్టారు. ఇప్పటికే.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని తేల్చేందుకు జ్యుడీషియల్, విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మరో బాంబ్ పేల్చారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలలో అవినీతి జరిగిందన్నారు. వీటిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ చేపడతామన్నారు సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీపై విజిలెన్స్ విచారణ జరిపించారు. జ్యుడీషియల్ విచారణ చేపడుతున్నారు. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని చెప్పారు సీఎం. మేడిగడ్డకు వెళ్లామని ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించానని చెప్పిన సీఎం.. 13వ తేదీన బీఆర్ఎస్ వాళ్లకు మీటింగ్ ఉంటే వేరే తేదీ చెప్పినా తాము ఆలోచిస్తామన్నారు. ఒకరోజు ముందు లేదా వెనుక వెళదాం అన్నా తాము సిద్ధం అని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.

# బుద్దరఖాన్ రేవంత్ మాటలు

ఆయన ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ జల హక్కులను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.

# అన్నదాతలకు భరోసా ఇవ్వని బడ్జెట్

అభాసుపాలు అయ్యిందని చెప్పారు. అన్నదాతలను ఆగం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. అంకెలను మార్చి ఆంక్షలు పెట్టే విధంగా బడ్జెట్ ఉందని హరీశ్ రావు మండిపడ్డారు. వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ. 19 వేల కోట్ల నిధుల్లో రైతు భరోసా ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. రైతు భరోసాకు రూ.22 వేల కోట్ల రూపాయలు అవసరమని తెలిపారు. రైతు రుణమాఫీకు బడ్జెట్లో మొండి చేయి చూపారని హరీశ్ రావు మండిపడ్డారు. రైతు బీమాకు కేటాయింపులు ఎక్కడ ? అని నిలదీశారు. పంటలకు బోనస్ ఇస్తామని చెప్పిన మాటలు బోగస్‌గా మారాయని ఆరోపించారు. రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం అబద్దాలు చెబుతోందని విమర్శించారు. 24 గంటల కరెంట్ సరఫరాను రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో చూద్దాం పదండి.. లాగ్ బుక్‌లు పరిశీలిద్దాం రావాలని సవాల్ విసిరారు. ఆరు గ్యారంటీలపై చట్టం చేస్తామని చెప్పారని.. అసెంబ్లీ రెండు సమావేశాలు అయిపోతున్నాయి ఎక్కడ చట్టం. ? చేశారని ప్రశ్నించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేయలేమని కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు ఎత్తేసిందన్నారు. కాంగ్రెస్ పచ్చి అబద్దాలు చెబుతోందని ఆక్షేపించారు. జనవరి నెల ఆసరా పింఛన్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఎగ్గొట్టిందని ధ్వజమెత్తారు.బడ్జెట్ లో నిరుద్యోగ భృతి ప్రస్తావనే లేదన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ, పెండింగ్ డీఏలు ఇవ్వాల్సి ఉన్నా.. వాటికి నిధుల కేటాయింపుపై ప్రస్తావనే లేదని హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రజా దర్బార్‌ను ప్రతిరోజూ నిర్వహిస్తామని చెప్పారని.. కానీ అలా జరగడం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ వాగ్దానాలుగానే మిగిలిపోయాయని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలపై ప్రజలకు నమ్మకం కలిగించలేదన్నారు.

# ఐదేళ్లలో దేశంలో అనేక రంగాల్లో అభివృద్ధి

నమ్మకం పెరుగుతోంది.’ఈ ఐదేళ్లు దేశంలో రిఫామ్, పర్ఫామ్, ట్రాన్స్‌ఫామ్ సంబంధించినవి. సంస్కరణలు, పనితీరు కారణంగా జరిగిన పరివర్తనను మనం చూడగలుగుతున్నాం. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం సీట్లు రిజర్వ్ చేసే చట్టాన్ని 17వ లోక్‌సభ హయాంలో ఆమోదించాం. కొత్త పార్లమెంట్ లో ఆమోదించిన తొలి బిల్లు కూడా ఇదే. సభ తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయాల్లో ఇది ఒకటి. మహిళలకు వారి హక్కులను కల్పించాలనేదే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని నరేంద్ర మోదీ అన్నారు. మూడో దఫా ప్రభుత్వంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంటామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తమ పాలనలో దేశ ప్రజల్లో విశ్వాసం పెరిగిందని ప్రధాని మోదీ అన్నారు. గత ఐదేళ్లలో అద్భుతమైన మార్పులు ఆవిష్కరణలు తీసుకువచ్చామని చెప్పారు. దేశాన్ని తామెప్పుడూ వెనకడుగు వేయనివ్వలేదన్నారు. ’ఎన్నో ఏళ్ల కల అయిన కొత్త పార్లమెంట్ భవనాన్ని నిర్మించుకున్నాం. కరోనా లాంటి విపత్కర పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కొన్నాం. జీ20 సమావేశాన్ని నిర్వహించడం వల్ల భారత్ ప్రతిష్ట పెరిగింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మార్పు కనిపిస్తోంది. పేపర్‌లెస్ పార్లమెంట్, డిజిటలైజేషన్ సభ్యులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. గత పదేళ్లలో దేశంలో ఉత్పాదకత పెరిగింది. ఈ టర్మ్‌లో పార్లమెంట్ సమావేశాల్లో చేసిన అనేక సంస్కరణలు గేమ్ చేంజర్లుగా మారాయి. ఉగ్రవాద నిర్మూలనకు తీసుకున్న చర్యల వల్ల కాశ్మీర్‌లో శాంతి పెరిగింది’ అని మోదీ తెలిపారు. బీజేపీ పాలనలో అద్భుత ప్రగతి, దేశ ప్రజల ఆత్మవిశ్వాసం పెరిగిందన్నారు ప్రధాని మోదీ.ఐదేళ్లలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ఐదేళ్లలో దేశంలో ఉత్పాదకత భారీగా పెరిగిందని చెప్పారు.
కరోనా విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొని దేశ ప్రజలను కాపాడామన్నారు. కరోనా సమయంలో ఎంపీలు తమ జీతాను ప్రజలకిచ్చి వారిలో ఆత్మవిశ్వాసం పెంచారని ప్రధాని మోదీ అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అనేక చర్యలు చేపట్టామన్నారు. ఎన్ని విపత్తులు వచ్చినా దేశంలో అభివృద్ధి ఆగలేదని ప్రధాని మోదీ అన్నారు.

# రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష

## పార్లమెంట్‌లో అయోధ్యపై చర్చలో అమిత్ షా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** అయోధ్యలో రామమందిర నిర్మాణం ప్రతి ఒక్కరి ఆకాంక్ష అని, కోట్లాదిమంది భారతీయుల కల అని హోంమత్రి అమిత్ షా అన్నారు. బాలక్ రామ్ ప్రాణప్రతిష్ఠ వేడుకలపై లోక్‌సభలో శనివారం చర్చ చేపట్టారు. ఈసందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. శ్రీరాముడు లేని భారత్‌ను ఊహించుకోలేమన్నారు. అయోధ్యలో ప్రాణప్రతిష్ఠ జరిగిన జనవరి 22వ తేదీ వేల సంవత్సరాల పాటు చరిత్రలో నిలిచిపోతుందని కొనియాడారు.అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతిష్ట అంశంపై ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ జరిగింది. ఆ చర్చలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడారు. విష్ణు సంప్రదాయం ప్రకారమే ప్రధాని మోదీ .. అయోధ్య రామ ప్రతిష్టలో పాల్గొన్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రాణప్రతిష్ట వేడుక కోసం ప్రధాని మోదీ 11 రోజుల ఉపవాసం పాటించినట్లు చెప్పారు. ఆ సమయంలో ఆయన కేవలం కొబ్బరి నీళ్లు మాత్రమే తీసుకున్నట్లు వెల్లడించారు. విభిన్న భాషల్లో ఆయన రామభజన చేశారని, ఆ సమయంలో దేశవ్యాప్తంగా భక్తి ఉద్యమాన్ని నడిపించారని, కానీ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని రాజకీయం చేయలేదని అమిత్ షా తెలిపారు. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో జైశ్రీరామ్ అని నినాదాలు చేశామని, ఇప్పుడు ఆలయాన్ని పూర్తిగా నిర్మించామని, అందుకే ఇప్పుడు జై సియా రామ్ అనాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలోనే ఈ భక్తి యాత్ర సాగిందన్నారు.




(మొదటి పేజీ తరువాయి)

భారంగా చేయడం మా విధానం కాదన్నారు. కేవలం తెలంగాణ ప్రజలు అభివృద్ధి చెందడం, వారు సంతోషంగా ఉండటం మాత్రమే మా లక్ష్యం అన్నారు. దీనికి అనుగుణంగానే తమ ప్రభుత్వ విధానాలు ఉంటాయని బడ్జెట్ లో ప్రతిపాదనలు చేశామన్నారు. గత పాలకుల నిర్వాకంతో ధనిక రాష్ట్రం ఆర్థిక కష్టాల పాలైందని చెప్పారు. గత ప్రభుత్వ అప్పులను అధిగమించి అభివృద్ధిలో సంతులిత వృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తామని వెల్లడించారు. రైతుల రుణమాఫీపై ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా ఆయన రైతు రుణమాఫీపై గుడ్ న్యూస్ చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ పథకాన్ని అమలు చేస్తామని.. రూ.2 లక్షల రుణమాఫీపై త్వరలోనే కార్యాచరణ ఉంటుందని.. దీనికి సంబంధించి విధి విధానాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి పంటకు మద్దతు ధర కూడా అందిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని కౌలు రైతులకు కూడా రైతు భరోసా సాయాన్ని ఇచ్చేందుకు మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతుబంధు నిబంధనలు పునఃసమీక్షించి నిజమైన అర్హులకు రైతు భరోసా కింద రూ.15 వేలు అందిస్తామన్నారు. అలాగే, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన ఆధారంగా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలు చేయబోతు న్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని కౌలు రైతులకూ వర్తింప చేసేందుకు మార్గదర్శకాలు రూపొందిస్తున్నామని చెప్పారు. నాసిరకం విత్తనాలు అరికట్టేలా, నాణ్యమైన విత్తన ఉత్పత్తి జరిగేలా చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. త్వరలోనే ఓ నూతన విత్తన విధానం తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అర్హులైన కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకూ విద్యుత్ ఉచితంగా అందించబోతున్నట్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఇప్పటికే మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్నామని, ఈ పథకం అమలుకు బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇక రాష్ట్రంలోని ట్రాన్స్ కో, డిస్కమ్ లకు రూ.16,825 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక మంత్రి ప్రసంగంలోని మరిన్ని ముఖ్యాంశాలు ఇలావున్నాయి. ’ప్రజావాణి’లో రెండు నెలల్లో వచ్చిన దరఖాస్తులు 43,054 కాగా, ఇళ్ల కోసం వచ్చినవి 14,951అని చెప్పారు. దరఖాస్తుల పరిశీలన కోసం కలెక్టర్లు, శాఖాధిపతులకు పర్యవేక్షణ బాధ్యత అప్పగించామని అన్నారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తుందని, మహాలక్ష్మి పథకం కోసం ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్లు చెల్లిస్తున్నాం అన్నారు. ఆరోగ్యశ్రీకి అవసరమైన నిధులు అందిస్తాం అన్నారు. గృహజ్యోతి ద్వారా అర్హులందరికీ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని, త్వరలో రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తాం అన్నారు. వోస్ పర్యటన ద్వారా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయన్నారు. పీఎం మిత్ర నిధులతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి 2 లెదర్ పార్కులు, రాష్ట్రం నలుమూలలా ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం అన్నారు. డ్రై పోర్టులను అందుబాటులోకి తెచ్చేందుకు బృహత్ ప్రణాళిక అమలు చేస్తామని ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృత్రిమ మేధ ఉపయోగిస్తాం. ఐటీ రంగంలో నైపుణ్యాభివృద్ధికి నూతన పాలసీ తీసుకుని వస్తాం. రాష్ట్ర నలుమూలలకు విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. ఐటీ విస్తరణకు అమెరికాలోని ఐటీ సర్వ్ సంస్థతో సంప్రదింపులు చేస్తున్నామని అన్నారు. దేశంలోనే అత్యంత పటిష్ఠమైన ఫైబర్ నెట్‌వర్క్ కనెక్షన్లు ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. బడ్జెట్ కేటాయింపులు ఇలా.. ఉన్నాయి. ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు,వ్యవసాయానికి రూ.19.746 కోట్లు, ఐటీ శాఖకు రూ.774 కోట్లు, పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు,విద్యా రంగానికి రూ.21,389 కోట్లు,మూసీ ప్రాజెక్టుకు రూ.1,000 కోట్లు,వైద్య రంగానికి రూ.11,500 కోట్లు,ఎస్సీ సంక్షేమ శాఖకు రూ.21,874 కోట్లు,గృహ నిర్మాణ రంగానికి రూ.7,740 కోట్లు,మైనారిటీ సంక్షేమ శాఖకు రూ.2,262 కోట్లు,ఎస్సీ, ఎస్టీ గురుకుల భవన నిర్మాణాల కోసం రూ.1250 కోట్లు,ఎస్సీ సంక్షేమానికి రూ.21874 కోట్లు
ఎస్టీ సంక్షేమానికి రూ.13013 కోట్లు,మైనార్టీ సంక్షేమానికి రూ.2262 కోట్లు,బీసీ సంక్షేమం, బీసీ గురుకుల భవనాల నిర్మాణం కోసం రూ.1546 కోట్లు, బీసీ సంక్షేమానికి రూ.8 వేల కోట్లు,విద్యా రంగానికి రూ.21389 కోట్లు, తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుకు రూ.500 కోట్లు,యూనివర్సిటీల్లో సదుపాయాలకు రూ.500 కోట్లువైద్య రంగానికి రూ.11500 కోట్లు,విద్యుత్ - గృహ జ్యోతికి రూ.2418కోట్లు, విద్యుత్ సంస్థలకు రూ.16825 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7740 కోట్లు,నీటి పారుదల శాఖకు రూ.28024 కోట్లు కేటాయించారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా ఇక నుంచి నంది అవార్డును గద్దర్ అవార్ పేరుతో చిత్ర, టీవీ కళాకారులకు అందచేయనున్నామన్నారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కు ఇదే తాము ఇచ్చే నివేళి అన్నారు. గద్దర్ను గౌరవించడం అంటే తెలంగాణ సంస్కృతిని, ప్రగతిల భావజాలంతో సమాజాన్ని చైతన్య పరిచే ప్రజా కవులు, ప్రజా గాయకులను గౌరవించడమే అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడం మా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అన్నారు భట్టి. శాంతి భద్రతలు అదుపులో ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు నిరాటకంగా అందించ్ అవకాశం ఉంటుంది. గత ఐదేళ్లు సంవత్సరాలుగా రాష్ట్రంలో మాదక ద్రవ్యాలు వినియోగం ఎక్కువైందజి. ఎంతో మంది యువతీ యువకులు మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. ఇది ఏ మాత్రం ఉపేక్షించే అంసం కాదన్నారు. అందుకే రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. రాష్ట్రంలో గత నెలరోజులుగా మన పోలీసులు, ఆబ్కారీ అధికారులు దాడుల్లో పెద్ద మొత్తంలో పట్టుకున్న గంజాయి ఇతర మాదక ద్రవ్యాలే మా కార్యచరణకు నిదర్శనం అన్నారు. మాదక ద్రవ్యాల నిరోధక బృందాలకు అవసరమైన నిధులను సిబ్బందిని కేటాయించాం. తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల వినియోగం అనే మాట ఉత్పన్న కాకూడదన్నారు. ప్రజల్లో అవగాహన పెంచి మాదక ద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా తెలంగాణ యువతను కాపాడుతున్నామన్నారు. ఈ నెల 4 వ తేదీన జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంల హుక్కా బార్లను కూడా నిషేదించామన్నారు. ఎంతో కాలంగాణ పెండింగ్‌లో ఉన్న నూతన హైకోర్టు భవన సముదాయానికి వంద ఎకరాల స్థలాన్ని కేటాయమైంది. న్యాయవ్యవస్థ పటిష్ఠతకు మేం తీసుకుంటున్న చర్యతో దేశ మొత్తం తెలంగాణ వైపు చూసతుడటంతో సందేహం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టే తొలి బడ్జెట్ ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశ పెట్టడం అయిష్టంగా ఉందన్నారు. కేంద్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. మొదటి నుంచి మా ప్రభుత్వానికి నిధులు ఎలా సమకూర్చుకువాలనే విషయంపై స్పష్టమైన అవగాహన ఉంది. దానిలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాలకు విడుదల చేసే నిధులు సాధ్యమైనంత ఎక్కువగా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు ఉపయోగించుకోవాలనే స్పష్టత ఉంది. అలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం పూర్థి స్థాయి బడ్జెట్ లో వివిధ రంగావారిగా కేటాయింపులు జరిగినప్పుడే, మన రాష్ట్రానికి ఎంత మేరకు ఆ నిధుల్లో వాటా వస్తుందనేది అంచనా వేయగలుగుతామన్నారు. అందువల్లే కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టినప్పుడే రాష్ట్రంలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్ ప్రవేశ పెడతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం సమగ్రంగా అభివద్ధి చేయడమే లక్ష్మని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రస్తావించిన విధంగా ఆరు గ్యారంటీలను తూజా తప్పకుండా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీనులను అభివృద్ధి చేస్తామన్నారు.

# లోక్‌సభ ఎన్నికలకు ముందే సిఎఎ అమలు

**ఇది ఎవరి హక్కులను హరించేది కాదు**
**కేవలం బాధితులకు అండగా నిలచే చట్టం మాత్రమే**
**ముస్లింలను కొందరు రెచ్చగొడుతున్నారు**
**ఈ సారి 370 సీట్లతో పక్కాగా గెలుస్తున్నాం**
**గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమిత్ షా వెల్లడి**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** దేశంలో సీఏఏ అమలు చేయడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలోపు పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ని నోటిఫై చేసి అమలు చేస్తామని అమిత్ షా తెలిపారు. ఈ చట్టాన్ని డిసెంబర్ 2019లో పార్లమెంట్ ఆమోదించిందని.. ఇది ఎవరి పౌరసత్వాన్ని హరించదన్నారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ సహా ఇతర దేశాల నుంచి వచ్చిన శరణార్థులకు పౌరసత్వం అందించే చట్టం అని అమిత్ షా పేర్కొన్నారు. .గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. సీఎఎ సహా అనేక రాజకీయ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు వస్తాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు.ఈసారి 400కు పైగా సీట్లు సాధించి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ఎన్డీయే వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై సస్పెన్స్ ఏమీ లేదని.. ఈసారి కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలన్నీ విపక్ష స్థానంలోనే ఉంటాయన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 370ని తమ ప్రభుత్వం రద్దు చేసిందని.. ఈ కారణంగానే దేశ ప్రజలు బీజేపీకి 370 సీట్లు, ఎన్డీయేకు 400కు పైగా సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్‌డి), శిరోమణి అకాలీదళ్ (ఎస్ఎడి), మరికొన్ని ప్రాంతీయ పార్టీలు జాతీయ ఎన్‌డిఎ కూటమిలో చేరడంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు షా స్పందిస్తూ.. బీజేపీ కుటుంబ నియంత్రణను నమ్ముతోందని అన్నారు. కానీ రాజకీయాల్లో కాదన్నారు. పొత్తులపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రపై స్పందించిన అమిత్ షా.. 1947లో దేశ విభజనకు కాంగ్రెస్ పార్టీనే కారణమని, ఇలాంటి పాదయాత్రను కొనసాగించే హక్కు నెహ్రూ-గాంధీ వారసులకు లేదన్నారు. పార్లమెంట్‌లో శ్వేతపత్రం విడుదల చేయడంపై ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చిన అమిత్ షా.. 2014లో అధికారం కోల్పోయిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి దేశం ముందు ఎలాంటి గందరగోళ పరిస్థితిని మిగిల్చిందో తెలుసుకునే హక్కు దేశానికి ఉందన్నారు. 2014లో ఆర్థిక వ్యవస్థ దారుణంగా ఉందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి, మోసాలే ఉన్నాయన్నారు. ఇప్పుడు భారతదేశం ఆర్థికంగా పురోగమిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. 10 సంవత్సరాల తర్వాత తమ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించిందన్నారు. భారీ స్థాయిలో విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చిందన్నారు. ఎక్కడా అవినీతి జరుగలేదన్నారు. అందుకే ఇప్పుడు శ్వేతపత్రం విడుదల చేశామని చెప్పారు కేంద్రమంత్రి. ఇదే సమయంలో రామమందిరం గురించి కూడా అమిత్ షా ప్రస్తావించారు.

# నేమ్ ఛేంజింగ్ .. గేమ్ ఛేంజింగ్ గవర్నమెంట్ కాదు

## బడ్జెట్ తీరుపై ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** కాంగ్రెస్ ప్రభుత్వం పాత పేర్లను మార్చి కొత్త పేర్లు పెడతామంటున్నదే తప్ప.. ప్రగతి గేర్లను మార్చడం లేదని నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. మండలి ఆవరణలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ఇది కేవలం నేమ్ ఛేంజింగ్ గవర్నమెంటే కానీ గేమ్ ఛేంజింగ్ గవర్నమెంట్ కాదన్న విషయం బడ్జెట్‌ను చూస్తేనే అర్థమవుతుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరిట ఆడబిడ్డల వివాహాలకు కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష చొప్పున అందించేదని, దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, బ్జడెట్‌లో దానికి నిధులు కేటాయించకపోవడమే కాకుండా.. కనీసం ప్రస్తావించలేదని మండిపడ్డారు.ఆశా వర్కర్ల జీతాలను రూ.18వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చినా బ్జడెట్‌లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేక పోయిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కేటాయింపులు చేయకుండా కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శించడానికే బడ్జెట్ పరిమితమైందన్నారు. మధ్యంతర బ్జడెట్‌లో ప్రజలు చాలా ఆశించారని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు దారి చూపిస్తుందని భావించామని తెలిపారు.
కానీ, మధ్యంతర బడ్జెట్ తీవ్రంగా నిరాశపరిచిందని స్పష్టం చేశారు. కేటాయింపులు ముఖ్యం కాదని, ప్రభుత్వ ధృక్పథం బడ్జెట్‌ను సూచిస్తున్నదని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలకు బ్జడెట్‌లో కేటాయింపులు చేయలేదని స్పష్టం చేశారు.మైనారిటీ సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం చాలా మాటలు మాట్లాడిందని, ఇమామ్‌లకు, మౌజమ్‌లకు రూ.10వేలు ఇస్తామని, పిల్లల కోసం తౌఫే తాలిమ్‌ను మొదలుపెడుతామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినా బడ్జెట్‌లో విస్మరించిందని విమర్శించారు.

# అవినీతిపరుల 'అమృతకాలం' నడుస్తోంది

## రాహుల్ గాంధీ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** దేశంలో అవినీతిపరుల ’అమృతకాలం’ నడుస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శించారు. దిల్లీలోని ’ప్రగతి మైదాన్ టన్నెల్’ లోపాలపై ఓ కథనాన్ని ఉటంకిస్తూ.. ’ఎక్స్’ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ‘రూ.777 కోట్లతో నిర్మించిన ప్రగతి మైదాన్ టన్నెల్ ఒక్క ఏడాదిలోనే పనికిరాకుండా పోయింది. అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ’ఎ÷-లానింగ్’తో కాకుండా ’మోడలింగ్’తో ముందుకెళ్తున్నారు. మరోవైపు.. ఈడీ, సీబీఐ సంస్థలు అవినీతిపై కాకుండా ప్రజాస్వామ్యంపై పోరాడుతున్నాయి‘ అని ఆరోపించారు. సెంట్రల్ దిల్లీని నగర తూర్పు ప్రాంతాలతో అనుసంధానం చేస్తూ.. ’ప్రగతి మైదాన్ ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్ కారిడార్ ప్రాజెక్ట్’ చేపట్టారు. ఇందులో భాగంగా 1.3 కి.మీ. పొడవైన సొరంగం, ఐదు అండర్‌పాస్‌లు నిర్మించారు. 2022 జూన్‌లో ప్రధాని మోదీ వీటిని ప్రారంభించారు. అయితే, టన్నెల్‌లో నీళ్లు నిలిచిపోవడం, పగుళ్లు రావడం వంటి అనేక లోపాలు వెలుగుచూశాయని.. పనుల్లో జాప్యం, నిర్వహణ లేమీ కారణంగా సమస్యలు తలెత్తినట్లు దిల్లీ ప్రజాపనుల విభాగం(పీడబ్ల్యూడీ) పేర్కొంది. రూ.500 కోట్లు జమ చేయాలని, వెంటనే డిజైన్‌ను సరిదిద్దడంతో పాటు మరమ్మతులు ప్రారంభించాలని ’ఎల్ అండ్ టీ’కి నోటీసు జారీ చేసింది.

# చలో చేవెళ్ల

## మూడు రంగుల జెండా పట్టిన శేరిలింగంపల్లి మహిళ దళం




**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 19 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ.అనుములు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల పార్లమెంట్ మహిళ రివ్యూ మీటింగ్ కి శేరిలింగంపల్లి మహిళ నాయకులు,కార్యకర్తలు..లి కదిలారు. శనివారం నల్లగండ్ల గ్రామం నుంచి బస్సులో బయలుదేరిన కార్యకర్తలను శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మహిళలకు పెద్ద పీట వేస్తుందని,మంత్రివర్గంలో కూడా వారికి సముచిత స్థానం కల్పించిందని,మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘనా విజయాని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పని చేసి విజయడంక మోగించేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు,ఈరోజు చేవెళ్ల పార్లమెంట్ మహిళ సమావేశానికి కదిలిన శేరిలింగంపల్లి మహిళ నాయకులను, కార్యకర్తలు రానున్న ఎన్నికల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండాను చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో ఎగిరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో మహిళలు,నియోజకవర్గ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాది ప్రజల ప్రభుత్వం

## ప్రజా అవసరాలకు అనుగుణంగా అన్ని రంగాలని అభివృద్ధి పరిచే విధంగా బడ్జెట్ ఉంది... టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి ఫిబ్రవరి 10 :** తెలంగాణ సమాజం మార్పును కోరుకుంది సమానత్వమే మా ప్రభుత్వ లక్ష్యం అని టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం అన్నారు. శనివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ అసెంబ్లీలో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 275891 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు ఇలా అన్ని వర్గాలకు ఉపయోగపడేలా ఉందని అన్నారు. మార్పును కోరుతూ స్వేచ్ఛ సాధించుకున్న ప్రజానీకానికి నమస్కరిస్తూ భారత రాజ్యాంగ పీఠికను గుర్తు చేసుకుంటూ సమానత్వమే మా ప్రభుత్వ లక్ష్యం అనే స్ఫూర్తితో ముందుకెళ్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం కొన్ని విషయాల్లో అవలంభించాల్సిన తీరుగా కాక కేవలం ఆడంబరాలకు, హంగులకు, ఆర్భాటాలకు పోయి అనేక రకాలుగా బడ్జెట్ ని తప్పుదారి పట్టించిందని, కానీ మా ప్రభుత్వం ప్రజా పాలనా విషయంలో కేవలం ప్రజల శ్రేయస్సు కోసం, సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల కోసం అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా బడ్జెట్ ను రూపొందించిందని, ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంలో కొత్త శకానికి నాంది పలికిందని, మాది ప్రజల ప్రభుత్వం అని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేరుస్తున్నామని అన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి : ఏడి శంకరయ్య

**కూకట్ పల్లి ఫిబ్రవరి 10,** ప్రభుత్వం ప్రజల కోసం అందజేస్తున్న పథకాలను వినియోగించుకుని లబ్ధి పొందాలని విద్యుత్ అధికారి (ఏడి ) శంకరయ్య, పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి లు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల్లో



భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం శనివారం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఏర్పాటు చేసిన మీటర్ నెం. కు ఫోన్ అనుసంధానం కార్యక్రమాన్ని వారు పాల్గొని ప్రారంభించారు. పెద్ద ఎత్తున బస్తీ వాసులు పాల్గొని మీటర్ నెం. కు ఆధార్, తెల్ల రేషన్ కార్డ్ నెం.తో తమ మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకున్నారు. అనుసంధానం చేసుకొనే ఇతరులు ఇంటికి వచ్చే విద్యుత్ సిబ్బందికి సహకరించి ప్రతి ఒక్కరు ఫోన్ నెంబర్ లింక్ చేసుకొని 200 యూనిట్ల వరకు ఉచితంగా పొందాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఏఈ శరత్ బాబు బస్తి , బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింలు ముదిరాజ్, నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి, రామకృష్ణ రెడ్డి, ఎల్లారెడ్డి, కనక రెడ్డి ,కల్పన , శ్రీకాంత్ రెడ్డి, జి .వసంత రెడ్డి ,శంకర్ రెడ్డి ,పాండు గౌడ్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహసీల్దార్ల బదిలీ

**హైదరాబాద్ :** మల్టీజోన్ 1లో 84, మల్టీజోన్ 2లో 48 మంది తహసీల్దార్ల బదిలీ
ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తహసీల్దార్ల బదిలీలు
రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్ల బదిలీ
డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రెవెన్యూశాఖ కార్యదర్శి ఉత్తర్వులు

# మోత్కూరు మున్సిపల్ చైర్మన్ పై నెగ్గిన అవిశ్వాస తీర్మానం

**మోత్కూర్ ఫిబ్రవరి 10 :** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ తీపి రెడ్డి సావిత్రి పై శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ప్రిసైడింగ్ అధికారి, భువనగిరి ఆర్డీవో అమరేందర్,మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సమక్షంలో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం కాస్త విజయవంతంగా నెగ్గింది. జనవరి 20 న 9 మంది కౌన్సిలర్లు చైర్మన్ సావిత్రి పై అవిశ్వాసం కోరుతూ కలెక్టర్ కు తీర్మానం కాపీ అందించగా, మున్సిపాలిటీలో చైర్మన్ తో సహా 12 మంది కౌన్సిలర్ల కు అవిశ్వాసం నోటీసులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందజేసినట్లు ఆర్డీవో తెలిపారు. అవిశ్వాసం కోసం 2/3 వంతు ప్రకారం 8 మంది కౌన్సిలర్ ల కోరం ఉండాల్సినప్పటికి ... 10 మంది కౌన్సిలర్లు ( 5 గురు బిఆర్ఎస్ 5 గురు కాంగ్రెస్) అవిశ్వాస సమావేశానికి 5 నిమిషాల ముందే సమావేశ హాల్ లోకి హాజరయ్యారు. 7 వార్డు కౌన్సిలర్ చైర్మన్ సావిత్రి, 10 వ వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి లు గైర్హాజర్ కాగా,మినహా 10 మంది కౌన్సిలర్లు ఆర్డీవో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా (అనుకూలంగా) మొత్తం 10 మంది ఏకపక్షంగా ఓటింగ్ లో చేతులెత్తడంతో ,మెజార్టీ సభ్యుల తీర్మానం ఆమోదం మేరకు అవిశ్వాసం నెగినట్లు ఆర్ డి ఓ అమరేందర్ అధికారికంగా ప్రకటించారు.తదుపరి చర్యల నిమిత్తం నివేదిక రూపంలో జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్లు ఆర్డీవో వెల్లడించారు .నూతన చైర్మన్ ఎన్నిక కోసం జిల్లా కలెక్టర్ ఎన్నికల కమిషన్ కు నివేదించిన అనంతరం ప్రభుత్వ నిర్ణయం మేరకు చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు చైర్మన్ సావిత్రి ని గద్దె దింపేందుకు స్వపక్ష కౌన్సిలర్లు, కాంగ్రెస్ కౌన్సిలర్లతో జతకట్టి నిర్వహించిన 20 రోజుల క్యాంప్ రాజకీయాలు కాస్త ఎట్టకేలకు ఫలించాయి. దీంతో క్యాంప్ రాజకీయాలు కొనసాగించిన కాంగ్రెస్ నాయకు లు, తమను నిర్లక్ష్యం చేశారని ఎదురు తిరిగిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసం నెగ్గించి తమ పంతం నెగ్గించుకున్నారు. చౌటుప్పల్ ఏసిపి మొగులయ్య, రామన్నపేట సిఐ ఎన్.వెం కటేశ్వర్లు నేతృత్వంలో స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50 మంది పోలీసులు అవిశ్వాస సమావేశం ప్రశాంతంగా కొనసాగేందుకు సివిల్,సి ఆర్ పి ఎఫ్ పోలీసు లతో భారీ బందోబస్తు నిర్వహించారు. అవిశ్వాసం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా సమావేశం జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.




# తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కి సన్మానం



**శేరిలింగంపల్లి ఫిబ్రవరి 10,**
చేవెళ్ల పార్లమెంట్ మహిళా కాంగ్రెస్ రివ్యూ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో హాఫీజ్పేట్ కార్పోరేటర్ పూజిత గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావుని శనివారం ఘనంగా సన్మానించారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ బాషిపాక నాగమణి, సంగివిజయ, యమునా, స్వాతి పెద్ద ఎత్తున మహిళలు తరలి పెళ్లి సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో వితరణ



**భద్రాచలం: ఫిబ్రవరి 10:** ప్రతి నెల లాగానే ఈనెల కూడా శ్రీ రామాయణ పారాయణ సేవా సమితి శ్రీ గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో కావిస్తున్న వితరణ కార్యక్రమం 28వ నెలవారీ వితరణ కార్యక్రమం శ్రీ తూము చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది....సదరు కార్యక్రమం కి ఐటిసి నుంచి నిరంజన్ లోకల్ గా ఉండే శ్రీ చలం ఇంకా వాళ్ళ మిత్రులు కలిసి వచ్చారు.అందరు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని వేనోళ్ళ కొనియాడారు అలాగే నిరంజన్ మాట్లాడుతూ తమ సహాయ సహకారాలను అందిస్తామని చెప్పారు. ఈ నెల కూడా 20 మందికి వితరణ జరిగింది. వితరణ పొందుతున్న వారి నుంచి ప్రతి నెల లాగే ఒకరు మాట్లాడారు. వితరణ అనంతరం సంతోషంగా వందన సమర్పణ గావించారు.

# కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం సమావేశం

**మణుగూరు: ఫిబ్రవరి 10 :** మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వరదల సమ్మయ్య ఆధ్వర్యంలో ఈరోజు ఓసి ఫోర్ దుర్గ కంపెనీలో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది మీటింగ్ కి ముఖ్య అతిథులుగా అధ్యక్షులు రాసూరి శంకర్ పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడడం జరిగింది కార్మికులకి న్యాయమైన డిమాండ్లపై సింగరేణి యాజమాన్యం ఇటు గవర్నమెంట్ అలసత్య ధోరణితో వ్యవహరిస్తూ వారికి రావలసిన జీత భత్యాలు విషయమై ఆలస్యం చేస్తూ సింగరేణి లాభాలవాటు ఆర్జిస్తున్నప్పటికీ కాంట్రాక్ట్ కార్మికులకి జీతభత్యాలు పెరుగుదల అయితే సింగరేణి లాస్ వస్తుంది అని యాజమాన్యం మొండి వైఖరిగా వ్యవహరిస్తూ కార్మికుల పొట్ట కొడుతుందనే దాని విషయమై లీగల్ గా అయితే సమస్య పరిష్కారం అవుతుందనే ఉద్దేశంతోటి కోర్టులో సింగరేణి యాజమాన్యం మీద కేస్ వేయడం జరిగింది దానికి సంబంధించి మూడో తారీకు ప్రతి కాంట్రాక్టర్ కి నోటీసులు వెళ్లడం దాన్లో భాగంగా కొంతమంది కాంట్రాక్టులు రావడం మిగతా వాళ్ళు రాకపోవడం ఇలా జరగడం వల్ల 17వ తారీకు తిరిగి వాయిదా వేయడం ఆ వాయిదాలో కచ్చితంగా సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని కోర్టు కూడా చెప్పడం జరిగిందని అని కార్మికులను ఉద్దేశించి చెప్పడం జరిగింది అందులో ప్రధానంగా హై పవర్ వేతనాలు సండే డబల్ మాస్టర్ పండగ త్రిబుల్ మాస్టర్ వైద్య సదుపాయాలు సింగరేణి స్కూల్లలో ఇంగ్లీష్ మీడియం ప్రతి కాంట్రాక్ట్ కార్మికుడికి పిల్లలకు కూడా ఉచితంగా ఇవ్వాలని అదేవిధంగా తదితర అంశాల మీద కేసు నడుస్తుందని వివరంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల విభాగం ఇంచార్జ్ భాష బోయిన రవికుమార్ కమిటీ సభ్యులు మున్నాభాయ్ లింగరాజు శ్యామ్ కనకరాజు రవి కుమార్ హరిఫ్ అశోక్ రాజేష్ తదితరులు అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు



# సింగిల్ యాజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలు సీజ్

- ప్లాస్టిక్ ను సామగ్రి సీజ్ చేసిన బల్దియా అధికారులు..
- ప్లాస్టిక్ విక్రేతలకు 1 లక్ష 3 వేల జరిమానా విధింపు..






GWMC,10 ఫిబ్రవరి 2024: వరంగల్ పరిధిలోని పిన్న వారి వీధి, ఓల్డ్ బీట్ బజార్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధం గా సింగిల్ యుజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న 8 దుకాణాల పై బల్దియా కు చెందిన అధికారులు,సిబ్బంది శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించి ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని ప్లాస్టిక్ విక్రయిస్తున్న విక్రయదారుల కు ? 1 లక్ష 3 వేల పెనాల్టీ విధించి అట్టి దుకాణాలను సీజ్ చేసి ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా సి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ నగరాన్ని ఇప్పటికే ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా ప్రకటించడం జరిగిందని, ఇట్టి నేపథ్యం లో బల్దియా వ్యాప్తంగా ఉన్న ప్లాస్టిక్ దుకాణదారులతో గతంలో సమావేశం ఏర్పాటు చేసి సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను విక్రయించవద్దని సూచించడం జరిగిందని అయినప్పటికీ కొంతమంది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగినా క్రమంలో దాడులు నిర్వహించి దుకాణాలను సీజ్ చేయడం జరిగిందని,భవిష్యత్తులో సింగిల్ యుజ్ ప్లాస్టిక్ ను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య,నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, జవాన్లు తదితరులు పాల్గొన్నారు

# దరకాస్తులలో తప్పిన సమాచారాన్ని...




**వరంగల్ :** గృహా జ్యోతి పథకంలో భాగంగా స్వీకరించిన దరకాస్తులలో తప్పిన సమాచారాన్ని ప్రజల నుండి సేకరిస్తున్న తీరును 33 డివిజన్ శాంతినగర్ లోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో, 34 డివిజన్ శివనగర్ లోని కార్మిక సంఘ భవనంలో పరిశీలించి తగు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

# గోరుమానుపల్లె గ్రామంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన

## ఘన స్వాగతం పలికిన మూలే రామేశ్వర్ రెడ్డి సోదరులు





**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 10,ల :** కొలిమిగుండ్ల మండలంలోని గోరుమానుపల్లె గ్రామంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి శనివారం నాడు పర్యటించారు. గ్రామానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, మూలే హుస్సేన్ రెడ్డి, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కలిసి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో లోని పథకాలను ఆయన ప్రజలకు వివరించి రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, మూలేహుస్సేన్ రెడ్డి, నంద్యాల రామేశ్వర్ రెడ్డి, నంద్యాల నారాయణరెడ్డి, పల్లె వెంకటేశ్వర్ రెడ్డి, వెన్నపూస రామచంద్రారెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి,ఈశ్వర్ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, కోటపాడు మూల శివారెడ్డి, శివరామిరెడ్డి, అంబటి జయలక్ష్మి రెడ్డి, వివేక్ రెడ్డి, పెట్టికోట హుస్సేన్ రెడ్డి, నారాయణరెడ్డి, తోట నాగ మల్లారెడ్డి, తోట అమర్నాథరెడ్డి,తోటపరమేశ్వరరెడ్డి, ఉగ్రసేనారెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, అంబటి సాయి ప్రతాప్ రెడ్డి, శ్రీనివాసులు, సురేష్ నాయుడు,పీ. రఘురామిరెడ్డి, అందే రాము, చిన్నపరెడ్డి, చే రెడ్డి పెద్ద చెన్నారెడ్డి, రామాంజనేయులు, కమ్మవారిపల్లె వెంకటేశ్వరరావు, కత్తి రామదాసు, గోపాల్, సురపురెడ్డి విశ్వనాథరెడ్డి, కళ్యాణ్ రెడ్డి, గజ్జల రామిరెడ్డి, బి. భాస్కర్ రెడ్డి, మందా విజయ్, మందా శ్రీనివాస్, బొట్టు స్వామి ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తీరుమారని బిఆర్‌ఎస్ నేతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** అసెంబ్లీలో కూడా అబద్దాలు చెప్పడం ద్వారా బిఆర్‌ఎస్ తన అహంభావాన్ని మరోమారు చాటుకుంది. కృష్ణా జలాల విషయంలో ఆ పార్టీ చేసిన వాదన పసలేనిది. గత పదేళ్ల పాలనలో అబద్ధాలు, అర్థఝసత్యాలతో ప్రజలను మోసం చేశారు. తెలంగాణను దివాళా తీయిం చారు. ఓ నలుగురి కోసం మొత్తం తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టారు. అబద్దాలు ప్రచారం చేసి ప్రజలను నమ్మించారు. మేడిపండు చందంగా అభివృద్ది డొల్ల అని తేలింది. అయినా బింకం చావలేదు. అహం వీడలేదు. అసెంబ్లీలో తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రెండు నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్‌నామ్ చేయాలన్న వాదాన్ని పాటించారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డా ..బంగారు తెలంగాణ.. కల సాకారం కాలేదు. తెలంగాణ ఏర్పడితే అంతా మంచే జరుగుతుందనుకున్న వారు మోసపోయారు. బలిదానాలు ఇచ్చిన వారి కుటుంబాల అతీగతీ లేదు. ప్రజలకు ఊరట దక్కలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలు దక్కలేదు. ఉపాధి కోసం ఎదురు చూసిన వారి కళ్లు కాయలు కాస్తున్నా పట్టించుకోలేదు. తెలంగాణ ఉద్యమ జెండా మోసిన వారంతా దిక్కులు పిక్కటిల్లేలా అరుస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ప్రగతి భవన్ సామాన్యులకు అందుబాటు లో లేకుండా చేశారు. నాటి సిఎం కెసిఆర్‌ను కలవాలనుకుంటే కుదరదని శిలాశాసనం రాసారు. గతంలో ఉమ్మడి ఎపిలో సిఎంలను కలవాలనుకుంటే ఇంతగా ఇబ్బంది ఉండేది కాదు. జెండాలు మోసిన జర్నలిస్టులు అధోగతి పాలయ్యారు. వారిని పురుగుల కన్నా హీనంగా చూసారు. ఏ పని చేసినా ఓట్లు రాబట్టుకునే ఆలోచనలో నాటి తెలంగాణ ప్రభుత్వం నడిచింది. దానినే బంగారు తెలంగాణ అంటూ ఊదర గొట్టారు. ప్రధానంగా ధరణిపై వచ్చిన ఆరోపణలను సరిదిద్దుకునే ప్రయత్నం చయకుండా ఎదురుదాడికి దిగారు. తప్పులు జరిగితే..ధరణి మొత్తం బాగాలేదని అంటున్నా రని ఎదురుదాడి చేసారు. అసెంబ్లీలో మంత్రులు దీనిపై వివరణ ఇచ్చి తప్పులు చెబితే ఒప్పుకోవడం కూడా చేతకావడం లేదు. సరిదిద్దుకుం టామని చెప్పలేకపోయారు. ఈ దశలో ఇప్పుడు రేవంత్ నాయకత్వంలో ఏర్పడ్డ ప్రజాపాలన గత వైఫల్యాలను ఎత్తి చూపుతోంది. గతంలో ప్రజలు ఎలా ఉన్నారో ఎప్పుడూ ఆరా తీయలేదు. అరాచకాలు ఎందుకు జరుగుతున్నాయో కనుక్కోలేదు. ఎపిలోనూ గత ఐదేళ్లుగా జగన్ పాలన కూడా అలాగే సాగింది. ఒక్క అవకాశం అంటూ గద్దె నెక్కిన జగన్ పాలన ఎలా ఉందో ప్రపంచమంతా చూస్తోంది. అవినీతి కేసుల్లో కూరుకుపోయిన ఓ నేత ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఎవరు రోడ్డెక్కినా పోలీసులు కేసులు పెడుతున్నారు. లోకేశ్ పాదయాత్రను అడుగడుగునా.. అడ్డుకున్నారు. అమరావతి పై కేంద్రం ప్రకటనతో కిమ్మనడం లేదు. వైఎస్ వివేకా హత్య కేసుపైనా పెదవివిప్పడం లేదు. ఈ సమస్యలను నిలదీయాల్సిన బాధ్యతను ఇప్పుడు షర్మిల చేపట్టారు. ఇకపోతే ఉమ్మడి ఎపిలో ఉన్న నీటి పంచాయితీలే మరింత ఎక్కువగా మళ్లీ మళ్లీ ఉత్పన్నం అవుతున్నాయి. ప్రజల అమాయకత్వాన్ని, అవసరాలను క్యాష్ చేసుకోవడం నేటి రాజకీయంగా మారింది. ప్రజలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి లోపించంది. ఒకప్పుడు జగనన్న వదిలిన బాణాన్ని అంటూ ప్రచారం చేసుకున్న షర్మిల ఇప్పుడు అన్న అక్రమాలను నిలదీస్తు న్నారు. నిజానికి ఎపిలో రాజన్నరాజ్యం నడవాలి. కానీ అక్కడంతా అరాచక రాజ్యం నడుస్తోంది. రాజధాని అన్నది లేకుండా...మూడు రాజధానులు ఉండాలన్న విపరీత ఆలోచనలు చేస్తున్న పాలకులు ఉన్నారు. రాజధాని లేకుండా రాజ్యం చేస్తున్నారు. అలా ఎందుకు చేస్తున్నారో షర్మిల ప్రశ్నించడంతో నేతలు ఉక్కిరికిబిక్కిరి అవుతున్నారు. మొత్తంగా తెలంగాణ మాదిరి ఎపిలోనూ మంచి జరగాలని కోరుకుంటున్నారు.

# ఎపిలో అస్పష్ట రాజకీయాలు

**అమరావతి,ఫిబ్రవరి10:** ఎపిలో అస్పష్ట రాజకీయాలు సాగుతున్నాయి. కులరాజకీయాలకు పావులు కదులుతున్నాయి. పొత్తులే లక్ష్యంగా బిజెపి, జనసేన,టిడిపి ఎత్తులు వేస్తున్నాయి. వైసిపి పాలనపైనా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఐదేళ్లుగా రాజధాని లేని రాజ్యంగా కొనసాగింది. ఎపిలో వైకాపా అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో బటన్ నొక్కడం తప్ప మరో కార్యక్రమం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. వైకాపా పాలన కోసం కుటుంబ సభ్యులంతా పోరాడారు. అక్కడ జరిగిన ప్రచారంలో జయమ్మ, షర్మిల, భారతి కూడా పాల్గొన్నారు. ఎవరికి వారు జగన్‌ను అధికారంలోకి తీసుకుని రావడంలో తమవంతు పాత్ర పోషించారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ గద్దెనెక్కారు. అయితే ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత సిఎంగా జగన్ తన కుటుంబ సభ్యులను అధికార పరిధికి దూరం పెట్టారు. ఇప్పుడు షర్మిల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ వదిలిన బాణంగా బయలుదేరారు. షర్మిల ప్రశ్నలకు సమాధానం దొరకడం లేదు. ఆమె విమర్శలను తట్టుకోలేక పోతున్నారు. షర్మిల రాకతో ఓ రకంగా కాంగ్రెస్ మళ్లీ జవసత్వాలు నింపుకుంది. అందుకే ఎదురుదాడికిదిగుతున్నారు. ఇప్పటికే వైఎస్ అనుయాయులను కూడా దూరంగా పెట్టారు. గతంలో వైఎస్‌కు ఆత్మబంధువుగా కెవిపి రామచంద్రారవు, మాజీ ఎంపి ఉండవల్లి అరుణ్ కుమార్ లాంటి వారిని ముందునుంచే దూరం పెట్టారు. ఈ విషయంలో ఆయన తన తండ్రి వైఎస్‌ను ఆదర్శంగా తీసుకోలేదనే చెప్పాలి. నిజానికి జగన్ తలచుకుంటే షర్మిలకు, భారతిలకు పదవులు ఇవ్వడం పెద్ద లెక్క కాదు. కానీ అలా చేయలేదు. కెసిఆర్ తన కుటుంబ సభ్యులకు, బంధువులు అందరికీ పదవులు కట్టబెట్టి కుటుంబ పాలనకు తెరతీసారు. చంద్రబాబు కూడా లోకేశ్‌ను తీసుకుని వచ్చారు. జగన్ అలా చేయకుండా షర్మిలను దూరం పెట్టబడం వల్ల ఆమె ఇప్పుడు పిసిసి చీఫ్‌గా జగన్ అక్రమాలను నిలదీస్తున్నారు. పదవులే కావాలంటే ఇవ్వడం జగన్‌కు పెద్ద సమస్య కాదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి గతంలోనే అన్నారు. అంటే షర్మిల నాయకత్వం కోరుకుంటున్నదని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. తనకు తిరుగులేని విధంగా కొనసాగాలని జగన్ భావించారు. అందుకే రాజకీయాల నుంచి, అధికార పరిధి నుంచి తల్లి జయమ్మను, చెల్లి షర్మిలను దూరం చేశారని అనుకోవాలి. మరోవైపు కాంగ్రెస్‌ను పునరుత్తేజపర్చ డానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. వామపక్షాలు అడ్రస్ లేకుండా పోయాయి. ముఖ్యమంత్రి జగన్ విషయంలోనే అసంతృప్తిగా వున్న కెవిపి కాంగ్రెస్‌లో వుంటూ చురుకైన రాజకీయాలకు ముందుకు వచ్చారు. ఉండవల్లి అడపాదడపా తన ఆలోచనలు బటయకు చెబుతున్నారు. దీనికితోడు ఎపిలో కుల రాజకీయాలు నడుస్తున్నాయి. రాజధాని లేదన్న భావన ప్రజల్లో బలంగానే ఉంది. ఈ క్రమంలో టిడిపి దూకుడు ప్రదర్శిస్తోంది. జనసేన మద్దతుతో అటు టిడిపి, ఇటు బిజెపి పట్టుదలగా ఉన్నాయి. ఈ క్రమంలో రానున్న ఎన్నికల్లో వీరంతా కలసి పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. బిజెపి కూడా పాదం మోపాలన్న తపనలో ఉంది. మొత్తంగా ఎపిలో రాజకీయాలు ఎవరికి అనుకూలమో..ఎవరికి ప్రతికూలమో తెలియని గందరగోళ పరిస్థితి ఉంది.

## బిఆర్‌ఎస్ సత్తా చాటేలా జనసమీకరణ నల్లగొండ సభ కోసం భారీ కసరత్తు

**హైదరాబాద్,ఫిబ్రవరి10:** ఈ ఏడాదంతా ఇక ఎన్నికల కాలమే. అసెంబ్లీ ఎన్నికల్లో భంగపాటుతో బిఆర్‌ఎస్‌గా సభల ద్వారా సత్తా చాటాలని చూస్తోంది. కృష్ణా జలాలలపై తమ తప్పులను కప్పి పుచ్చుకునే ప్రయత్నంలో ఇప్పుడు నల్లగొండలో భారీ బహిరంగ సభకు సిద్ధం అవుతోంది.

ఈ క్రమంలో ఈ నెల 13న నల్లగొండ సభ ద్వారా కెసిఆర్ మరో మారు సత్తా చాటాలని చూస్తున్నారు. దీనికోసం భారీగా జనసమీకరణ చేయబోతున్నారు. భారత రాష్ట్రసమితి ఆవిర్భావం తర్వాత.. ఇప్పటి వరకు భారీ బహిరంగ సభలు నిర్వహించారు. ఈ మేరకు ఎంపిలు, ఎమ్మెల్యేలతో కెసిఆర్ సమీక్షించి జనసమీకరణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇప్పటి నుంచే జన సమీకరణపై దృష్టి పెట్టారు. కేవలం రెండురోజుల సమయం ఉండడంతో నగర నేతలపై ప్రధానంగా బాధ్యతలను అప్పగించారు.

ఈ సభకు భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 10వేల మందికి తగ్గకుండా హాజరయ్యేలా చూడాలని నేతలకు సూచించారు. ఎమ్మెల్యేలు జనసమీకరణలో కీలక భూమిక పోషించనున్నారు. ఒక్కో నియోజకవర్గానికి ఇతర జిల్లాలకు చెందిన.. సీనియర్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల ఏడాది కావడంతో ఇక కెసిఆర్ ఏ కార్యక్రమాన్ని అయినా భారీగానే నిర్వహించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో రానున్న పార్లమెంట్ ఎన్నికలు బిఆర్‌ఎస్‌కు సవాల్ కానున్నాయి. ఇప్పుడు మళ్లీ జూలు విదిల్చినప్పటికీ ఆయనపై నమ్మకం కుదరడం లేదు. నాలుక మడతేయడం కేసీఆర్‌కు అలవాటే కనుక జాతీయ స్థాయిలో కూడా ఆయన ప్రకటనను ఇతర నాయకులు సీరియస్‌గా తీసుకోవడం లేదు.

# తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 29వ వార్షికోత్సవ వేడుకలు





**కందుకూరు :** తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 29వ వార్షికోత్స మరియు ఫేర్వెల్ పార్టీ అద్భుతంగా జరిగినది ఈ వార్షికోత్సవం వేడుకలకు గణిత అధ్యాపకులు బొప్పరాజు వెంకట కాశీరత్నం సభా పరిచయం చేయటం జరిగినది కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు అధ్యక్షత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు విలువలు నేర్పించేది నీతి నిజాయితీని నిలబెట్టేది కళాశాల ఆవరణలో అని తెలిపారు ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన కళాశాలకు వెన్నెముకగా ఉన్నటువంటి జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు వేడుకలకు అతిథులుగా విచ్చేయడం జరిగినది వీరిలో నలదలపూరు జడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు బీరకాయల మాధవరావు గారు మాట్లాడుతూ నిజ జీవితం వాస్తవ పరిస్థితులు తెలుసుకోవటానికి విద్యార్థులు వారి యొక్క ఆలోచన విధానాన్ని మార్చుకోవాలని తెలిపారు మన కళాశాలలో 1988 -93 విద్యా సంవత్సరంలో టిఆర్‌ఎస్ని అని సగౌరవంగా చెప్పుకొని ఇంతటి స్థాయికి వచ్చాను మీరు బాగా చదివి మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు సామాజిక స్పృహను కలిగి ఉండాలని సెల్ ఫోన్ల వాడకాన్ని తగ్గించి మన యొక్క బాధ్యతలను గుర్తించాలని తెలిపారు టెస్టు పుస్తకాలను ప్రాధాన్యం తగ్గించి సెల్ ఫోను ఎక్కువగా వాడుకులోకి తెచ్చుకున్న విద్యార్థులకు జీవితం విలువ తెలియాలని తెలిపారు అదేవిధంగా ఏ గ్రూపు నైనా ఎన్నుకొని ఆ గ్రూపులో ప్రావీణ్యత సాధించాలని ఎక్కడా వెనుకబడి ఉన్న అందులో బాగా చదివి భవిష్యత్తును తెరిచితుడుకోవాలని తెలిపారు అంతః సౌందర్యం నాకు విలువ ఇవ్వకుండా బాహ్య సౌందర్యానికి ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు విద్యార్థులు న్యూస్ పేపర్ సన్ను చదవడం లేదు వే టు న్యూస్ ను ఎక్కువగా ఫాలో అవుతున్నారు మన జీవితానికి ఇంటర్మీడియట్ పునాది ని నిర్మించుకోవాలన్నారు నేను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి బీఈడీలో రాష్ట్రస్థాయిలో 56 ర్యాంకు డీఎస్సీ నందు జిల్లాల్లో సెకండ్ ర్యాంకు సాధించానని సివిల్స్ గ్రూప్స్ పరీక్షల మీద అవగాహన ఉండాలని తెలియజేశారు మరో అతిథి చిన్నపాడు జడ్పీహెచ్‌ఎస్ వేణుగోపాల్ రావు మాట్లాడుతూ ఈ కళాశాల ఎంతోమంది విద్యార్థులను ఉన్నత భవిష్యత్తును అందించినది అని ఈ వయసు మధ్యస్థ దశ అని జూనియర్ ఇంటర్లో కోతి చేష్టలతోటి సీనియర్ ఇంటర్లో సముద్రం ద్వారా భవిష్యత్తును నిర్మించినదని తెలిపారు చదువుకు పేదరికం అడ్డురాదు చదువుకుంటే విలువ ఉంటుంది అని తెలిపారు ఈ సందర్భముగా పేదరికంతో చదువుకొని ప్రస్తుతము నెల్లూరు జిల్లా కలెక్టరేట్లో చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న శాలెం రాజు గురించి పిల్లలకు పేదరికము అడ్డు రాదని వివరించారు మరో ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులను గౌరవించి క్రమశిక్షణతో ఉండాలని తెలిపారు మరో ప్రధానోపాధ్యాయులు కే వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ ఏదైనా వృత్తిలో స్థిరపడితేనే గౌరవం వస్తుంది కష్టపడి చదివి తల్లిదండ్రులకు గురువులకు మీ జీవితానికి గుర్తింపు వస్తుందని తెలిపారు ముప్పాళ్ళ హెడ్మాస్టర్ కె ఆదాము గారు మాట్లాడుతూ విద్యకు ధనముతో సంబంధం లేదు పేదరికంతో సంబంధం లేదు ఎవరైతే కష్టపడి చదువుతారో వారే విజేతలు ఒత్తిడిని తగ్గించుకొని చదవాలని తెలిపారు ప్రేమ ఆత్మీయత అనురాగాలు ప్రస్తుత కాలంలో తగ్గిపోయినవని సెల్ఫోన్ వాడకంలో విద్యార్థులు ఉండటం సమాజానికి మంచిది కాదని తెలిపారు ఈ వయసులోనే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు అనంతరం వార్షికోత్సవం సందర్భముగా విద్యార్థినీ విద్యార్థులకు ఆటల పోటీల బహుమతులు అందించడం జరిగినది. హిందీ సబ్జెక్టు నందు గత సంవత్సరంలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగినది అలాగే ఓటమి సబ్జెక్ట్ నందు 60/60 సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహకం బొటని లెక్చరర్ కలకట్ల హజరత్ అయ్యా గారు అందించడం జరిగినది ఇంగ్లీష్ అధ్యాపకురాలు దాసరి శిరీష విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించడం జరిగినది అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఎప్పుడు జరగని విధముగా అద్భుతముగా అంగరంగ వైభవముగా విద్యార్థుల కేరింతల నడుమ వేడుకలు జరిగింది కార్యక్రమంలో అధ్యాపకులు శిరీష ఉష సీతారావమ్మ శివకుమారి కామర్థ్యాపకుడు చుండూరి బాబురావు కాశీ రత్నం హజరత్ నరసింహరావు రాజశేఖర్ కేథరిన్ చాముండేశ్వరి భాస్కర రావు కార్యాలయ సిబ్బంది అక్రమ్, ఆసిఫ్ అహ్మద్, మాధవరావు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# భారతరత్నాలతో పెరిగిన బిజెపి గౌరవం !

ఈయేడు భారతరత్నలు ప్రకటించిన ఐదుగురూ విభిన్న పద్దతుల్లో దేశానికి ఎనలేని సేవలు అందించిన వారే. వారిని గుర్తించకున్నా..వారి గౌరవానికి ఎక్కడా లోటు లేదు. అయితే భారతరత్నలు ఇచ్చి గౌరవిం చుకోవడం ద్వారా వారి సేవలను మననం చేసుకునే అవకాశం వచ్చింది. ఇది ఓ రకంగా మోడీ దూరదృష్టి కి నిదర్శనంగా చూడాలి. పివి నరసింహారావు ప్రధానిగా దేశ గమనాన్ని గతిని మార్చారు. ఇవాళ మనం ఆర్థిక సంస్కరణలతో ప్రపంచం ముందు తల ఎత్తుకుని తిరుగుతున్నామంటే ..అందుకు పివి దక్షతే కారణం. కానీ ఆయనను గుర్తించడంలో సోనియా నయకత్వం అంగీకరించలేదు. పదేళ్లపాటు యూపిఎ పాలన ఉన్నా..పివిని ఏనాడూ స్మరించలేదు. పివిని బతికి ఉండగానే అవమానించిన ఘనత సోనియా నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీది. ఆయన మరణిస్తే అవమానకరంగా వ్యవహరించిన దుర్మార్గాన్ని ప్రజలు అప్పుడే మరచిపోలేదు. ప్రధానిగా, కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్న పివి చనిపోతే ఎంత దారుణంగా వ్యవహరించి, ఆయన భౌతిక కాయాన్ని కాంగ్రెస్ కార్యాలయంలోకి కూడా తీసుకుని రాకుండా చేశారు. హైదరాబాద్‌కు తిప్పిపంపారు. ఇంతటి ఘోరాన్ని చేసిన కాంగ్రెస్ ఆ తరవాత అంతకుమించిన ఫలితాలన్ని అనుభవించింది. పుట్టగతులు లేకుండా పోయింది. ఈ సందర్భంలో ఆలస్యంగా అయినా పివిని గౌరవించిన ఘనత బిజెపికి, ప్రధాని మోడీకి దక్కుతుంది. ఆయన సేవలను స్మరించుకునే అవకాశాన్ని ప్రజలకు ఇచ్చింది. అయితే పివికి భారతరత్న ఇవ్వడం వెనక బిజెపి రాజకీయం ఉందని కొందరు చెప్పవచ్చు. అయినా పివిని గౌరవించడం అంటే భారతదేశాన్ని గౌరవించుకోవడం అన్నది వారు గుర్తించాలి. పివి చేసిన సేవలకు ఎంతటి ఉత్తమ పురస్కారం ఇచ్చినా తక్కువే. అయితే కొందరు చెబుతున్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా బలపడేందుకు బిజెపి చేస్తున్న యత్నాలు ఫలిస్తాయా అన్నది రేపటి ఎన్నికల ఫలితాలను బట్టి తేలనుంది. ఇండియా టుడే సర్వే ప్రకారం తెలంగాణలో బిజెపికి నాలుగు సీట్లలో 3 వస్తాయని పేర్కొంది. ఇక ఎపిలో టిడిపి బలం పుంజుకుంటుందని సర్వే తేల్చింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే టిడిపికి 17 ఎంపి సీట్లు వస్తాయని తెలిపింది. అలాగే బిజెపి మరోమారు కేంద్రంలో అధికారంలోకి వస్తుందని కూడా తెలిపింది. ఇదంతా కూడా పివికి భారతరత్న ఇవ్వడానికి ముందే జరిగిన సర్వే. అయితే కాంగ్రెస్ మరింతగా బలహీన పడడం, ఇండియా కూటమి లుకలుకలతో ఒక్కొక్కరే జారుకోవడంతో కాంగ్రెస్ ఇప్పట్లో కోలుకోవడం కష్టమే. ఈ క్రమంలో తాజాగా ప్రకటించిన భారతరత్న పురస్కారాలు బిజెపికి మేలు చేస్తాయనడంలో సందేహం లేదు. పివి లాంటి వారిని భారతరత్నతో గౌరవించిన వారికి మేలు జరిగితే తప్పులేదు. అయోధ్య రామాలయ నిర్మాణం, భారతరత్నలు బిజెపి పట్ల సానుకూలత పెంచే అవకాశం ఉంది. ఏదైనా బిజెపి మాత్రమే చేయగలదన్న భావన ప్రజల్లో ఇప్పుడు బలంగా ఉంది. ప్రధానంగా పివికి భారతరత్న ప్రకటించడంతో తెలుగు రాష్ట్రాల ప్రజల్లో ఆనందాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. పివికి ఇచ్చిన గౌరవంతో ప్రజల్లో బిజెపి పట్ల సానుకూ లత వ్యక్తం అవుతోంది. అలాగే స్వామినాథన్‌కు భారతరత్న కూడా మేధావుల్లో అద్భుత స్పందన వస్తోంది.రామాలయం తరవాత తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో బిజెపి పట్ల సానుకూల ధోరణి ప్రదర్శించే లా చేస్తున్నాయి. అద్వానీకి భారతరత్న కూడా చాలామందిలో ఆనందం వ్యక్తం అయ్యింది. చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రకటించడంతో జాట్లలో కూడా ఆదరణభావం పెరిగింది. ఓ రకంగా చెప్పాలంటే బిజెపి ఏలుబడిలోనే కొంత గౌరవం పెరిగిందని చెప్పాలి. భారతరత్న పౌరపురస్కారాల ప్రారంభం తరువాత, మొట్టమొదటి భారతరత్న గౌరవం 1954లో నోబెల్ పొందిన శాస్త్రవేత్త సి.వి. రామన్‌కు దక్కింది. ఆ తరువాత, జాతీయోద్యమ కాలానికి చెందిన అనేకమంది ప్రముఖులకు, వివిధరంగాల మేధావులకు భారతరత్నలు ఇచ్చారు. వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలో సంగీతకళాకారులు పండిట్ రవిశంకర్, బిస్మిల్లా ఖాన్, భీమ్ సేన్ జోషి, అస్సాం ప్రజానాయకుడు గోపీనాథ్ బోర్డోలోయి, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్, సంపూర్ణ విప్లవ వాది జయప్రకాశ్ నారాయణ్.. తదితరులకు భారతరత్నలు అందాయి. నరేంద్రమోదీ తొలి పాలనలో వాజపేయి, మదన్‌మోహన్ మాలవీయకు భారతరత్నలు ఇచ్చారు. మాలవీయ జాతీయోద్యమ కాలపు ఉన్నతాశయాలు కలిగిన వ్యక్తి. ప్రణబ్ ముఖర్జీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదిగిన వారే. తాజాగా కర్పూరీ ఠాకూర్‌లను కూడా బీజేపీ భారతరత్నలతో సత్కరించింది.ఇక లాల్ కృష్ణ ఆద్వానీకి కూడా మొన్ననే భారతరత్నను ప్రకటించారు. రామాలయ ఉద్యమంలో ఆద్వానీ ముఖ్యపాత్ర వహించారు. మోదీ లేకపోతే రామాలయం సాధ్యమయ్యేది కాదన్న అభిప్రాయాన్ని ఎవరూ కాదనలేరు. నిరాడంబరత, నిజాయితీ, సిద్ధాంతనిబద్ధత కలిగిన కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న ఇవ్వడంలో కూడా ఔచిత్యం ఉంది. దేశ సమాజంలో, ప్రజాజీవితంలో గుర్తింపు పొందినా రత్నాలు రానివారు ఎందరో. అందులో కొందరికైనా గుర్తింపు దక్కిందంటే అది బిజెపి చలవే. తమ జీవితాచరణ ద్వారా జనజీవితాన్ని, చైతన్యాన్ని మెరుగు పరచడానికి, మొత్తంగా సమాజగమనాన్ని ముందుకు నడపడానికి తోడ్పడినవారు ఎందరో ఉన్నారు. సమష్టి, సహకార జీవితాన్ని, శాంతి సామరస్యాలను, ఉదాత్తమైన విలువలను స్ఫురింపజేసేవారు స్ఫూర్తిదాతలు. అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ, వ్యక్తిత్వంలో,చిత్తశుద్ధిలో అందరికీ ఆమోదయోగ్యులుగా ఉండేవారు జాతి ఇచ్చే ఉన్నత గౌరవానికి అర్హులు. గౌరవప్రతిష్ఠలకు సంబంధించి భారతరత్నాలను చూసినప్పుడు దేశం గౌరవం పెరుగుతుంది. కొందరికి అప్పనంగా భారతరత్నలు ప్రకటించారు. వారి పేర్లు ప్రకటించి వారిని తక్కువ చేసుకోవడం సరికాదు. కానీ తాజాగా ప్రకటించిన ఐదుగురు భారత రత్నాల్లో నిజమైన రాత్నాలని చెప్పకతప్పదు.

## మాఘమాసం... మంచి తరుణం !

**తిరుమల,ఫిబ్రవరి10**: మాఘం...శుభ ముహూర్తాల మాసం. అందుకే అందరూ ఈ మాసం కోసం వేయి కళ్లతో ఎదురుచూస్తుంటారు.వివాహం... ప్రతి ఒక్కరి జీవితంలో అపురూపమైన వేడుక. అందుకే కలకాలం గుర్తుండిపోయేలా చేసుకోవాలని అందరూ భావిస్తుంటారు. పిల్లల తల్లిదండ్రులైతే మంచి ముహూర్తంలో మూడుముళ్లు వేయించాలని భావిస్తుంటారు. అందుకోసం అవసరమైతే నెలల తరబడి వేచి చూస్తుంటారు. మాఘమాసం విశిష్టత: మాఘమాసం తెలుగు సంవత్సరంలో పదకొండవ నెల. చంద్రుడు మఖ నక్షత్రంతో కూడుకున్న మాసం కాబట్టి ఇది మాఘమాసం అయింది. ఉత్తరాయణ పుణ్యకాలంలో వచ్చే ఈ మాసం విష్ణుమూర్తికి ప్రీతిప్రథమైనది.హిందువులకు కార్తీక మాసంలో పెట్టే దీపానికి ఎంత ప్రాముఖ్యత ఉందో.. మాఘమాసంలో చేసే స్నానానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉంది.'మఘం' అంటే యజ్ఞం. యజ్ఞయాగాది క్రతువులకు మాఘమాసాన్ని శ్రేష్ఠమైనదిగా భావించి.. క్రతువులు నిర్వహించే వారు కనుక ఈ మాసం మాఘమాసమైంది. మాఘ స్నానం పవిత్రస్నానంగా భావిస్తారు. మాఘస్నాన మహాత్మ్యాన్ని బ్రహ్మాండ పురాణం పేర్కొంటోంది. మృకండుముని మనస్వినిల మాఘస్నాన పుణ్యఫలమే వారి కుమారుడైన మార్కండేయుని అపమృత్యువును తొలగించిందని పురాణ కథనం.నదీ స్నానం అర్ఘ్యం:మాఘమాసంలో ఈ స్నానాలకు అధిష్ఠానదైవం సూర్య భగవానుడు. స్నానానంతరం సూర్యునికి అర్ఘ్యం సమర్పించడం ఒక ఆచారం. మాఘ స్నానంలో దివ్య తీర్థాలను స్మరించి పాపవినాశనం కోరుతూ స్నానం చేయడం సంప్రదాయం. స్నానం చేసేటప్పుడు 'దు:ఖ దారిద్య్ర నాశాయ, శ్రీ విష్ణోతోషణాయచ! ప్రాత:స్నానం కరోమ్య, మాఘ పాప వినాశనం!' అని చేసిన తరువాత 'సవిత్రేప్రసవిత్రేచ! పరంధామజలేమమ! త్వత్తేజసా పరిభ్రష్టం,పాపం యాతు సహస్రదా!' అని చదవాలి. సూర్య భగవానునికి ఆర్ఘ్యమివ్వాలి. స్నాన సమయంలో 'ప్రయాగ'ను స్మరిస్తే ఉత్తమ ఫలం లభిస్తుందని విశ్వాసం. మాఘ పూర్ణిమను' మహామాఘం ' అంటారు. ఇది ఉత్కృష్టమైన పూర్ణిమ.

# ఇండియా కూటమికి కేజ్రీవాల్ షాక్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా.. ఏర్పడ్డ విపక్ష కూటమి 'ఇండియా' క్రమంగా బలహీన పడుతోంది. ఈ కూటమిని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్.. ఉన్నట్లుండి ఈ కూటమి నుంచి వైదొలిగారు. అటు.. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ సైతం ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలకు వెళ్లాలని నిర్ణయించారు. ఇప్పుడు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సైతం అలాంటి సంచలన నిర్ణయమే తీసుకుని.. కూటమికి దిమ్మతిరిగే షాకిచ్చారు.

పంజాబ్‌లోని మొత్తం 13 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను తమ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటిస్తుందని కేజ్రీవాల్ తెలిపారు. ఆ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు ఉండదని ఈ ప్రకటనతో క్లారిటీ ఇచ్చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, చండీగఢ్‌లోని 1 స్థానంలో ఆప్ పోటీ చేస్తుందని చెప్పారు. కేజ్రీవాల్ చేసిన తాజా ప్రకటన మరింత గందరగోళాన్ని పెంచింది. ఈ దెబ్బతో ఇండియా కూటమి మరింత బలహీనతంగా తయారవుతుందని చెప్పుకోవడంలో సందేహం లేదు. అటు.. ఉత్తరప్రదేశ్ లో కూడా పరిస్థితి ఏంటనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. ఈ రాష్ట్రంలో ఇక్కడ సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్ మధ్య ఒప్పందం అయితే కుదిరింది. కానీ.. ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన జయంత్ చౌదరి నేతృత్వంలోని రాష్ట్రీయ లోక్‌దళ్.. ఎన్డీఏతో చేతులు కలపనున్నట్టు బలమైన ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. జయంత్ చౌదరి తాత, మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కు భారతరత్న ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటి నుండి ఈ ప్రచారం ఊపందుకుంది. అదే జరిగితే మాత్రం.. ఆ రాష్ట్రంలో ఇండియా కూటమికి పెద్ద దెబ్బ తగిలినట్టే.

# నూతన సచివాలయం భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రి

### గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధికి సచివాలయ భవనాలు : రాష్ట్ర మంత్రి





**సింగరాయకొండ :**మండలంలోని పాకాల గ్రామంలో ఆదివారం రాష్ట్రమంత్రి చేతుల మీదుగా సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. ముందుగా మండలంలో ఉండే నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మంత్రి సురేష్ ను ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే సచివాలయం పవనాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు అంతేకాకుండా 43. 60 లక్షల వ్యయంతో సచివాలయం భవనాన్ని ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా వైసీపీ ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకున్న : ఎమ్మెల్యే అన్నా

### ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు





**మార్కాపురం :** మార్కాపురం లోని శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో గిద్దలూరు శాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వకర్త అన్నా రాంబాబు వారి సతీమణి దుర్గా కుమారి, కుమారుడు అన్నా కృష్ణ చైతన్య లు శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయంలో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజరులు, కమిటీ సభ్యులు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందించారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు ఎమ్మెల్యే అన్నా కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కుందురు



**తర్లుపాడు :** మండలం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలను మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జున రెడ్డి ప్రారంభించారు,తర్లుపాడు లో రైతు భరోసా కేంద్రం ను కాంట్రాక్టర్ నడికట్టు భాస్కర్ రెడ్డి, మిర్జెపేట రైతు భరోసా కేంద్రం మురారి వెంకటేశ్వర్లు, మీర్జెపేట సచివాలయ కాంట్రాక్టర్ దేవిరెడ్డి రమేష్ రెడ్డి, మీర్జెపేట హెల్త్ సెంటర్ కాంట్రాక్టర్ శేషయ్య కార్యాలయాలను పూర్తి చేసిన కార్యాలయాలను శనివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధిపనులు సంక్షేమ పథకాల గురించి తెలియజేసారు ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు అధికారులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వాన్ని మహిళలందరూ ఆదరించండి

### ఆసరా చెక్కుల పంపిణిలో దద్దాల



**కనిగిరి :** వైయస్సార్ ఆసరా సంబరాల్లో భాగంగా కనిగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఆసరా కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ కు కనిగిరి మండల పొదుపు సంఘాల మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో దద్దాల మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెడుతూ పేద మహిళలందరికీ రుణమాఫీ కోసం సంకల్పించిన ఆసరా ద్వారా నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచెయ్యడం జరిగిందన్నారు. చేయుూతనందిన్తున్న జగనన్నకు మహిళలందరూ అండగా నిలవాలని ఆయన అన్నారు. పొదుపు సంఘాల మహిళలకు సుమారు 25వేల కోట్ల పైచిలుకు బకాయిలను నాలుగు విడతలుగా రద్దు చేస్తానని ఇచ్చిన హామీని నిలబెడుతూ నేడు నాలుగో విడత డబ్బు జామ చేయడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి (బన్నీ), మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ జడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి,కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి , ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పలువురు మున్సిపలకౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు,ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు

# జగన్ రెడ్డి అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం



**కనిగిరి :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావమని కనిగిరి టిడిపి ఇంచార్జి ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఆయన మీడియాతో శనివారం మాట్లాడారు.యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించనినియోజకవర్గాల్లో శంఖారావంతో పర్యటించి జగన్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయనున్నారు.నిరుద్యోగంతో యువత ఇబ్బందులు పడుతుండగా, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం' అనే కీలక ప్రచారానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ఇందులో భాగంగా రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారు.శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారన్నారు.శంఖారావం ద్వారా బాబు హామీ - భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతామని తెలిపారు.ఇప్పటికే యువగళం పాదయాత్ర పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అన్నీ గ్రామాల్లో, పట్టణాల్లో నారా లోకేశ్ గారు పర్యటించారని జగన్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలపై, అరాచక పాలనపై గొంతెత్తి ప్రజలకు మద్దతుగా నిలిచారని తెలిపారు.

# రాష్ట్ర మంత్రిని సన్మానించిన సింగరాయకొండ మండల ప్రజలు



**సింగరాయకొండ :** సింగరాయకొండ మండలం పాకల పంచాయితీ గాంధీనగర్ ప్రజలకు కోరిన వెంటనే ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయించడం జరిగింది. అయితే ట్రాన్స్ఫారం మంజూరు చేసినందుకు గాను సింగరాయకొండ మండలంలోని గాంధీనగర్ ప్రజలు రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులును శాలువాతో కప్పి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ మండలం పరిధిలో గాని పంచాయతీ పరిధిలో గాని ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియపరిస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. సన్మానిస్తున్న గాంధీనగర్ ప్రజానీకం. ఈ కార్యక్రమంలో శింగరాయకొండ మండల వైసీపీ అధ్యక్షులు సామంతుల రవికుమార్ రెడ్డి మరియు ముఖ్య వైసీపీ నేతలు ఉన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శతరుద్రియ్య కోటి కుంకుమార్చన



**కందుకూరు :** కందుకూరు, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి కందుకూరు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శతరుద్రియ్య కోటికుంకుమార్చన శనివారం నుండి ఈనెల 21వ తేదీ వరకు అమ్మవారికి కుంకుమ పూజ అభిషేకం అర్చనలు జరుగుతాయని ఆలయ ప్రెసిడెంట్ కొత్త వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శనివారం ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుంకుమ పూజ



నిర్వహించారు. శ్రీ వాసవి అమ్మవారికి ఉదయం అభిషేకంఅనంతరం అమ్మవారిని కన్నుల పండుగ అలంకరించారు. ఆలయ అర్చకులు బాలయ్య స్వామి, రాజా స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కుంకుమార్చనకు ప్రముఖ పండితులు సుబ్బయ్య శాస్త్రి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ కొత్త వెంకటేశ్వర్లు, కార్యదర్శి వెల్లంపల్లి సుబ్బారావు, కోశాధికారి నల్లమల్లి వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి దేశ శ్రీనివాసులు, కమిటీ సభ్యులు, మహిళ భక్తులు పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా కల్పించేందుకు టీడీపీ 'శంఖారావం'



**కందుకూరు :**రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేందుకు, జగన్ అరాచకాలను ఎండగట్టేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శంఖారావం పేరుతో మరో ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టారని కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో శంఖారావం పేరుతో పర్యటించి, జగస్ రెడ్డి ప్రభుత్వ దౌర్జన్యాలపై ప్రజలకు, కార్యకర్తలకు తెలియ చేస్తారని ఆయన తెలిపారు. నిరుద్యోగంతో యువత... ధరలు, చార్జీల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారని ఇందులో భాగంగా రానున్న 50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటిస్తారని తెలిపారు. ప్రతిరోజు మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో శంఖారావం కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ఉపాధ్యక్షుడు రవిచంద్ర, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులి నాగరాజు, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడి బోయిన వెంకటకృష్ణ, చుండూరి శ్రీను, 32 వ వార్డు అధ్యక్షుడు ముప్పవరపు వేణు, దారం విజయకుమార్, ముచ్చు ఓంకారం తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని వీడి టిడిపిలోకి చేరిన 25 కుటుంబాలు



**మార్కాపురం :** మండలంలోని గజ్జలకొండ గ్రామంలో వైసీపీని వీడి 25 కుటుంబాల వారు ఆదివారం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మరియు వారి కుమారుడు విగ్నేష్ రెడ్డి మండలంలోని గజ్జలకొండ ఎస్సి పాలెం లో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన 25 కుటుంబాలు జమ్మలముడి బక్కయ్య, శేష%శీ% ఇశ్రాయేలు, జమ్మలమూడి ససద్ధకట్టయ్య, జమ్మలముడి మత్తయ్య తదితరుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పందులు నారాయణరెడ్డి మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలోబాండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నేడు మండలంలో రాష్ట్ర మంత్రి పర్యటన వివరాలు



**టంగుటూరు :** మండలంలోని ఉదయం 10 : 30 నిమిషాలకు అనంతవరంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనదరు. అనంతరం రెండు గంటలకు సూరారెడ్డి పాలెం లో జరగబోయే పలు ప్రారంభోత్సవాలలో పాల్గొనదరు. అక్కడనుండి రాత్రి 7 గంటలకు శానంపూడిలో పర్యటిస్తారు. అనంతరం రాత్రికి సింగరాయకొండ చేరుకోవడం జరుగుతుందని పార్టీ కార్యాలయం నుండి ఒక ప్రకటన ద్వారా వెల్లడించడం జరిగింది కావున ఈ కార్యక్రమాలకు మండల ఎంపీపీలు జడ్పీటీసీలు సర్పంచులు ఎంపీటీసీలు జేసీఎస్ కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు వివిధ హెూదాలో ఉన్న చైర్మన్లు వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# పల్లె పల్లెకు సురేష్ అన్న కార్యక్రమంకు భారీగా తరలివచ్చిన ప్రజలు



**సింగరాయకొండ :** శనివారం సింగరాయకొండ మండలం పాకలలో పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమంలో భాగంగా పాకల గ్రామ పంచాయితీ పరిధిలోని చెల్లెమ్మగారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు మరియు కొండపి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గ్రామంలోని ఉన్నటువంటి కోదండరామస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ప్రజలను ఉద్దేసించి మంత్రి సురేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని ఇంటికి పంపించేందుకు ప్రతి వైసీపీ కార్యకర్త ముందుండాలని జగన్ మోహన్ రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలునిచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి సురేష్ తోపాటు పాకల గ్రామ వైస్సార్సీపీ నాయకులు, క్రాంతినగర్ వాసులు , మండల వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు

# వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ధర్మ ప్రచార శోభాయాత్రను ప్రారంభించిన : రాష్ట్ర మంత్రి



**సింగరాయకొండ :** పాత సింగరాయకొండ లోని శ్రీ వరహా లక్ష్మీనరసింహ స్వామి ఆలయం నందు పూజా కార్యక్రమంలో ఆదివారం రాష్ట్ర మంత్రి కొండేపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ పాల్గొన్నారు. అనంతరం శ్రీ వరహా లక్ష్మీనరసింహ స్వామి ధర్మ ప్రచార శోభా యాత్ర ను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు మరియు కొండపి నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ ప్రారంభించారు. అనంతరం ఆలయంలోకి ప్రధాన అర్చకులు మరియు ఆలయ కమిటీ రాష్ట్ర మంత్రిని సగౌరవంగా ఆహ్వానించారు అనంతరం ఆలయ కమిటీ రాష్ట్ర మంత్రి సురేష్ కు ప్రసాదం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి , సింగరాయకొండ మండల వైస్సార్సీపీ అధ్యక్షులు సామంతుల రవికుమార్ రెడ్డి , మరియు వైసీపీ సీనియర్ నేత యన్నాబత్తిన వెంకటేశ్వరరావు ,ఆలయ చైర్మన్ పామర్తి మాధవరావు , ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి సాంస్కృతిక విభాగం కార్యదర్శి మరియు శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన పాలక మండలి సభ్యులు చిరుమామిళ్ల. వెంకటేశ్వర్లు , రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి శీలం రాము , మూలగుంటపాడు మాజీ సర్పంచ్ చుక్కా కిరణ్ కుమార్ ,%వీుజ్యాుజ% ప్రతినిధులు, వార్డ్ మెంబర్లు, శింగరాయకొండ మండల ప్రముఖ నాయకులు , కార్యకర్తలు ,భక్తులు , గ్రామ ప్రజలు భారీ స్థాయిలో పాల్గొనడం జరిగింది.లి

# రామరాజ్యం తరహాలో ప్రజా పాలన

**ప్రజలకు సేవ చేసి చూపిస్తాం**

**శ్రీ సీతారాములవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది**



**వేములవాడ:** కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారాలను మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా శుక్రవారం ఉదయం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఆయన ఆలయం వద్దకు చేరుకోగానే అనుబంధ దేవాలయాల సూపరింటెండెంట్ శ్రీరాములు, గోలి శ్రీనివాస్, ఆలయ అర్చకులు ఆయనకు ఎదురేగి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ప్రధాన ఆలయంలో కొలువుదీరిన శ్రీ సీతారామచంద్ర స్వామివారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆశీస్సులతో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆనాటి రామరాజ్యాన్ని తలపించే విధంగా ప్రజారాజ్య పరిపాలన చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో సంపదను పెంచుతాం... ఆ సంపదను ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో పంచుతామని,దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దే విధంగా బలాన్ని ఇవ్వాలని శ్రీరామచంద్ర ప్రభువును వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# వేములవాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

**- తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఎన్నిక వాయిదా**

**- ప్రకటించిన ఎన్నికల అధికారులు**

**వేములవడ 10, ఫిబ్రవరి 2024:** వేములవాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక తాత్కాలికంగా వాయిదా పడింది.ఈ మేరకు శనివారం సాయంత్రం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఉత్తర్వుల మేరకు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేశారు.తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా ఉంటుందని అధికారులు తెలిపారు.

# ఈనెల 12న జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా

**సంగారెడ్డి :** ఐటిఐ పూర్తిచేసిన అభ్యర్థులకు ఈ నెల 12న పటాన్చెరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఉదయం 9:30 గంటలకు జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ నిర్వహించనున్నట్లు పటాన్చెరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాస్ శనివారం తెలిపారు.ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ జాతీయ మెగా అప్రెంటిస్ షిప్ మేళా లో పాల్గొననున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in వెబ్సైట్లో తమ పేరు నమోదు చేసుకుని అప్రెంటిస్ షిప్ మేళాకు హాజరుకావాలని సూచించారు.అభ్యర్థులు తమ బయోడేటా ఫారం, అప్రెంటిస్ షిప్ రిజిస్ట్రేషన్ కాపీ, ఎస్ఎస్సి, ఐటిఐ మెమోలు, ఎన్ టి సి సర్టిఫికెట్స్, ఆధార్, పాన్ కార్డ్ జిరాక్స్ ప్రతులు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు ఫోటోలతో అప్రెంటిస్ షిప్ మేళ కు హాజరుకావాలని కోరారు.ఇట్టి అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని, సమాచారం కొరకు అప్రెంటిస్ షిప్ అడ్వైజర్ ను ఫోన్ నెంబర్ 6304683374 లో సంప్రదించవచ్చని సూచించారు.

# అనాధ విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్ళ పంపిణీ...





**కరీంనగర్ :** కరీంనగర్ పట్టణం తీగలగుటపల్లిలోని జడ్పీహెచ్ స్కూల్లో శనివారం అనాధ విద్యార్థినీలకు 11 సైకిలను ఉమెన్స్ డెవలప్మెంట్ వెల్ఫేర్ సొసైటీ అందించింది. సంస్థ చైర్మన్ జమున ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న నిరుపేద , అనాధ విద్యార్థినిలకు కు దాదాపు లక్ష రూపాయల విలువ చేసే 11 సైకిలను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటి సమాజ నిర్దేశకులుగా ఎదగండి

**- పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్,**

**డాక్టర్ అలీ ఫ్యాకల్టీ ఆఫ్ సివిల్ సర్వీసెస్**

**- అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఇష్టా విద్యాసంస్థలు**

**- ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ కోట కార్తీక్**





**పటాన్ చెరు :** రేపటి తరాలకు పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే విద్య ఒక్కటే మార్గమని పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ అలీ ఫ్యాకల్టీ ఆఫ్ సివిల్ సర్వీసెస్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి అమీన్ పూర్ మండలం బీరంగూడలో గల బాలాజీ కన్వెన్షన్ హాల్లో ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ కోట కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఐఐటి రామయ్య ఇష్టా విద్యాసంస్థల ఫేర్వెల్ పార్టీ సెలబ్రేషన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ అలీ ఫ్యాకల్టీ ఆఫ్ సివిల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్ సైకాలజిస్ట్ సివిఎన్ శాస్త్రీయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... నేటి ఉరుకులు పరుగుల జీవితంలో తమ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎంతో శ్రమకోర్చి చదివిస్తున్నారని దానికి అనుగుణంగా విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భవిష్యత్ తరాలకు పదిమందికి ఉపాధి నిచ్చే విద్యావేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇష్టా విద్యాసంస్థలు ఐఐటి ఫౌండేషన్ / నీట్ ఫౌండేషన్ లక్ష్యంగా, ఈసీఐఎల్ లో మొట్టమొదటి ఐఐటి అకాడమీని 2012 లో ఎమ్మెల్సీ, ఐఐటి చుక్కారామయ్య ప్రారంభించిన ఇష్టా విద్యాసంస్థ 30 మంది విద్యార్థులతో మొదలై అనతి కాలంలోనే 43 ప్రయివేట్ పాఠశాలలకు ఐఐటి/నీట్ ఫౌండేషన్ కోర్సులను అందించడం అభినందనీయమన్నారు. ఇష్టా విద్యా సంస్థల చైర్మన్ కోట కార్తీక్ మాట్లాడుతూ.. ఇష్టా సివిల్ సర్వీసెస్ అకాడమీ, ఇష్టా జూనియర్ కాలేజ్, ఇష్టా డిగ్రీ కాలేజి, ఇష్టా బిజినెస్ స్కూల్ లను ప్రారంభించి, మంచి విద్య బోధన అందిస్తూ ర్యాంకులతో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు చెప్పారు. ఇష్టా సంస్థ యొక్క అవకాశాలను, అవసరాలను వినియోగిస్తున్న సమయంలో కోవిడ్ - 19 కరోనా భయంకరమైన మహమ్మారి దేశమంతుట విద్యాసంస్థలను విద్యార్థుల జీవితాలను ధ్వంసం చేసిందని, ఇష్టా విద్యాసంస్థలు సహా కరోనా ప్రభావాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని, అయినా వెనుకంజ వేయకుండా ఆన్లైన్ విద్యను అందించి విద్యార్థుల భవిష్యత్తు ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయ బృందాలను కుటుంబాలకు సహకారం అందించిందని, ఇదే సందర్భంలో విద్యార్థుల కుటుంబాలకు ఇష్ట నిర్వహిస్తున్న ప్రాంతాలలో 80కి పైగా బస్తీలలో, గ్రామాలలో ఆహారం, నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మానవతా దృక్పథంతో సేవలు అందించాయన్నారు. రెండు సంవత్సరాలు ఇష్టా విద్యాసంస్థలు సేవలు అందించి తమ లక్ష్యాన్ని సాధిస్తూ పురోగమనములో పయనిస్తూ విద్యార్థి లోకానికి దశ దిశను నిర్దేశిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసనిస్తూ ముందుకు సాగుతూ10 వసంతాలు పూర్తి చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇష్టా విద్యాసంస్థలు నేడు ఆంధ్రప్రదేశ్ లో 4 బ్రాంచ్ లు, తెలంగాణలో 7 బ్రాంచ్ లతో మొత్తం 11 బ్రాంచ్ లతో కార్పోరేట్ కి మించిన విద్యని అందిస్తూ ఎన్నో స్టేట్ ర్యాంకులు, ఐఐటీ, నీట్ ర్యాంకులు సాధించడం మా ఇష్టా విద్యా సంస్థలకే చెల్లిందన్నారు. ఈ సందర్భంగా ఇష్టా విద్యాసంస్థల చైర్మన్ అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెట్స్ నాగరాజ్, జోసెఫ్, ప్రమోద్, అమరేందర్, రమేష్, దీప, విలియమ్స్, ప్రవీణ, ఇష్టా విద్యాసంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అఖిల బ్రాహ్మణ సేవా సంఘం, కరీంనగర్, అధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ కస్బా భూమేశ్వర్ రావు, గౌరవ అధ్యక్షులు నేదునూరి వామన్ రావు, మరియు సంఘ సభ్యులు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**కరీంనగర్ :** బహుభాషా కోవిదుడు, బ్రాహ్మణ రత్న, మౌనముని కరీంనగర్ ముద్దుబిడ్డ మాజి ప్రధాని కీ"శే" పి.వి. నరసింహారావు కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ అఖిల బ్రాహ్మణ సేవా సంఘం, కరీంనగర్, అధ్వర్యంలో అధ్యక్షులు శ్రీ కస్బా భూమేశ్వర్ రావు, గౌరవ అధ్యక్షులు నేదునూరి వామన్ రావు, మరియు సంఘ సభ్యులు, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ భారతదేశానికి పివి గారు వినలేని సేవలు చేయడం జరిగిందని బహు భాషా కోహిదులుగా ఆర్థిక సంస్కరణలు చేపట్టి ఈనాడు భారతదేశం గొప్ప దేశంగా పేరందుటానికి ఆనాటి కృషి ఈనాటి ఫలితం అనుకొనియాడారు.. ఈ కార్యక్రమంలో ప్రేమ్చందర్రావు జి వి రంగారావు పివి సాహిత్య పీఠం అధ్యక్షులు సుభాషిని సంతోష్ కుమార్ దిలీప్ కుమార్ ఎస్ సంపత్ కుమార్ దయాచిత్తుల రాజేశ్వరరావు బొమ్మన రాధాకృష్ణ రావు చిట్టెంపల్లి శ్రీనివాసరావు శశికాంత్ పెండాల శ్రీనివాసరావు విజయ్ కుమార్ అయాచితుల రామ్మోహన్ రవిశంకర్ పెండ్యాల శ్యామ్ తదితర సంఘ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంనకు తెలంగాణ బ్రాహ్మణ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వట్టపల్లి రవిశంకర్ రావు. మాట్లాడు తు మాజీ మన దేశానికీ ఎనలేని కొనియాడారు



# హరిత విప్లవ పితామహుడికి భారతరత్న..!

**(భారత హరిత విప్లవ పితామహుడు ఎం. ఎస్. స్వామినాథన్‌కు మరణానంతరం పౌర అత్యున్నత సేవా పురస్కారం "భారతరత్న" ప్రకటించిన సందర్భంగా అక్షరాభిషేకం)**

భరతమాత ముద్దు బిడ్డ, సువిశాల భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త 98 - ఏండ్ల ఎం. ఎస్. స్వామినాథన్ చెన్నై నగరంలోని తన నివాసంలో 28 సెప్టెంబర్ 2023న తుది శ్వాస విడిచిన విషయం మనకు తెలుసు. దేశవ్యాప్తంగా సామాన్య ప్రజలు, కర్షక వర్గం సహితం ప్రశంసించిన మహా మేధావి, కర్షక పక్షపాతి మన స్వామినాథన్‌కు కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర సేవా పురస్కారం "భారతరత్న"ను పక్రటించడం మనందరికీ సంతోషదాయకం.

పాఠశాల విద్య: తమిళనాడు రాష్ట్ర తంజావూరు జిల్లా, కుంభకోణంలో 07 ఆగష్టు 1925న ఎం కె సాంబశివన్-పార్వతీ తంగమల్ దంపతులకు జన్మించిన మన్కోంబు సాంభశివన్ స్వామినాథన్ పాఠశాల చదువులు కుంభకోణం పట్టణంలోని కాథలిక్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లోపూర్తి చేశారు. చిన్నపాటి నుంచే వ్యవసాయదారులతో కలిసిమెలిసి తిరుగుతూ వ్యవసాయ పనులు చేయడానికి ఇష్టపడేవారు. వ్యవసాయ దిగుబడులు తక్కువగా రావడం, పేద రైతుల ఆకలి కేకలు, వాతావరణ మార్పులు, పంటలకు పట్టే తెగుళ్లను ప్రత్యక్షంగా చూసిన స్వామినాథన్ మెదడులో ఈ సమస్యలు నాటుకుపోయాయి. తల్లితండ్రుల మెడిసిన్ చేయమని సూచించినప్పటికీ సీనియర్ సెకండరీలో జంతుశాస్త్రం చదివిన తరువాత 1943లో రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో బెంగాల్ చవిచూసిన కరువు, ఆహార ధాన్యాల కొరతను చూసిన స్వామినాథన్ ఈ రంగం పట్ల ఆలోచించడం మొదలు పెట్టారు.

ఉన్నత విద్య - పరిశోధనలు:

త్రివేండ్రమ్ మహరాజ కాలేజీలో జువాలజీలో డిగ్రీ పూర్తి చేసి, మద్రాస్ యూనివర్సిటీలో 1940-44 మధ్య వ్యవసాయ శాస్త్రంలో బిఎస్‌సి డిగ్రీ పొందారు. 1947లో 'ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'లో చేరి 'జెనెటిక్స్', 'ప్లాంట్ బ్రీడింగ్' రంగాల్లో అధ్యయనం చేశారు. ఇండియన్ పోలీస్ సర్వీస్‌లో ఉద్యోగం వచ్చినప్పటికీ యునెస్కో అందించిన స్కాలర్‌షిప్‌తో నెథర్‌లాండ్‌లో జెనెటిక్స్ పరిశోధనలు మొదలు పెట్టారు. అనంతరం జర్మనీలోకి 'మ్యాక్స్ ప్లాంక్ ఇనిస్టిట్యూట్ ఫర్ ప్లాంట్ బ్రీడింగ్' పరిశోధనా సంస్థను సందర్శించారు. 1950లో యూకేలోని 'యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్'లో పరిశోధనలు కొనసాగించి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' పట్టా పొందారు. 1953లో అమెరికా 'విస్కాన్సన్ యూనివర్సిటీ'లో 15 మాసాలు పోస్ట్-డాక్టోరల్ పరిశోధనలు కొనసాగించారు. 1954లో భారత్‌కు వెనుదిరిగి 'సెంట్రల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్', కటక్‌లో పని చేసిన తర్వాత 'ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్', ఢిల్లీలో చేరి 1972 వరకు కొనసాగారు.

రైతు పక్షపాతిగా పరిశోధనలు:

1949లో ఆలుగడ్డలు, గోధుమలు, వరి, జ్యూట్ లాంటి పంటల జెనెటిక్స్ రంగాల్లో పరిశోధనలు ప్రారంభించిన స్వామినాథన్‌తో పాటు నోబెల్ బహుమతి గ్రహీత 'నార్మన్ బోర్లాంగ్' లాంటి శాస్త్రజ్ఞులతో కలిసి, నాటి పేదరికంలో పాటు కరువుకాటకాలను తట్టుకొనేలా అధిక దిగుబడులు ఇవ్వగల విత్తన వెరైటీలను కనుగొన్నారు. 'యూఎన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్' చేత 'ఫాదర్ ఆఫ్ ఎకనమిక్ ఎకాలజీ'గా కూడా పిలువబడిన స్వామినాథన్ 1960-70ల్లో నాటి దేశ వ్యవసాయశాఖామాత్యులైన సి. సుబ్రహ్మణ్యం, జగ్జీవన్‌రామ్ లాంటి పెద్దలతో కలిసి 'హరిత విప్లవానికి' పునాదులు వేశారు. వీరి ప్రయత్నంతో నూతనంగా రూపొందించిన గోధుమ, వరి వంగడాలతో అనేక రెట్లు అధికంగా దిగుబడులు రాబట్టి రైతుల ఆరాధ్య దైవంగా నిలిచారు. తన జీవిత కాలంలో 254 పరిశోధనా వ్యాసాలను పలు ఇంటర్నేషనల్ జర్నల్స్‌లో ముద్రితం చేయించగలిగారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి:

వ్యవసాయాన్ని ఇష్టపడే బహుముఖ ప్రజ్ఞాశాలి స్వామినాథన్‌లో ఆగ్రోనమిస్ట్, వ్యవసాయ శాస్త్రవేత్త, ప్లాంట్ జెనెసిస్ట్, పరిపాలనాదక్షుడు, మానవతావాది లాంటి పాత్రలు కనిపిస్తాయి. ఆహార అభద్రత, కరువు, పేదరికం లాంటి సమస్యలకు విరుగుడుగా స్వామినాథన్ కృషితో దేశవ్యాప్తంగా అధిక దిగుబడులు అందించే నూతన రకాల వరి, గోధుమ వంగడాలను సృష్టించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు పొందడాన్ని రైతులకు పరిచయం చేసిన కర్షక పక్షపాతి మన స్వామినాథన్ అనడంలో అతిశయోక్తి లేదు. వ్యవసాయ రంగంలో అంతర్జాతీయ స్థాయి మేధావిగా పేరొందిన స్వామినాథన్ 'ఎవర్‌గ్రీన్ రెవొల్యూషన్' అనే కొత్త నినాదాన్ని అందిస్తూ, 'శాశ్వత వ్యవసాయ ఉత్పత్తి' అనబడే మాటల్ని నిజం చేశారు.

పురస్కారాలే పులకించిన వేళ!

భారతదేశవ్యాప్తంగా అధిక దిగుబడులు ఇవ్వగల వరి, గోధుమ వంగడాలను విజయవంతంగా ప్రవేశ పెట్టినా స్వామినాథన్ 1987లో తొలి 'వరల్డ్ ఫుడ్ ప్రైజ్' పొంది, చెన్నైలో 'ఎం ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్' స్థాపించారు. వీరు చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా 1971లో 'రామన్ మెగసెసే అవార్డు'ను, 1986లో 'అల్బర్ట్ ఐన్‌స్టీన్ వరల్డ్ సైన్స్ అవార్డు'ను పొందారు. ఎం ఎస్ స్వామినాథన్ అద్వితీయ కృషిని మెచ్చిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ(1967), పద్మ భూషన్(1972), పద్మ విభూషన్(1989) పురస్కారాలు పొందారు. వ్యవసాయ రంగానికి అందించిన పరిశోధనా ఫలితాలకు ముగ్ధులైన పౌర సమాజం 'హెచ్. కె. ఫిరోడియా అవార్డు', 'లాల్ బహదూర్ శాస్త్రీ నేషనల్ అవార్డు', 'ఇందిరా గాంధీ ప్రైజ్'లతో ఆయన్ని సత్కరించింది. నేడు భారత అత్యున్నత పౌర సేవా పురస్కారం "భారతరత్న" కూడా మరణానంతరం చేరడం హర్షదాయకం.

అత్యుత్తమ సంస్థల అధిపతిగా!

అధిక దిగుబడులు ఇచ్చే నూతన వంగడాలను అందిస్తూనే, జాతీయ స్థాయి వ్యవసాయ సంబంధ సంస్థలైన 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్'తో పాటు 'ఇంటర్నేషనల్ రైస్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్'కు డైరెక్టర్ జనరల్‌గా సమర్థవంతమైన సేవలు అందించి మంచి పరిపాలనాదక్షుడిగా చరిత్రలో నిలిచిపోయారు. 1979లో వ్యవసాయ మంత్రిత్వశాఖకు 'ప్రిన్సిపల్ సెక్రటరీ'గా కూడా విశిష్ట సేవలు అందించారు. 1980-82లో 'ప్లానింగ్ కమీషన్' సభ్యుడిగా, 1988లో 'ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నాచురల్ రిసోర్సెస్' అధ్యక్షుడిగా, 2004లో 'నేషనల్ కమీషన్ ఆన్ ఫార్మర్స్'కు అధ్యక్షుడిగా ఎనలేని సేవలను దారపోశారు. స్వామినాథన్ అందించిన సేవలకు గుర్తుగా టైమ్స్ మ్యాగజీన్ చేత '20వ శతాబ్దపు అత్యంత ప్రతిభ కలిగిన 20 మంది ఆసియా' వాసుల్లో మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్‌లతో పాటు ఒకడిగా గుర్తింపబడ్డారు. 'న్యూక్లియర్ రీసెర్చ్ లేబొరేటరీ'ని స్థాపించడంతో పాటు 'ఇంటర్నేషనల్ క్రాఫ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ సెమి-అరిడ్ ట్రోపిక్స్' వ్యవస్థాపకంలో భాగస్వామి అయ్యారు. చైనా, వియత్నామ్, మియాన్మార్, థాయ్‌లాండ్, శ్రీలంక, పాకిస్థాన్, ఇరాన్, కాంబోడియాల్లో వ్యవసాయ పరిశోధనాలయాల స్థాపనకు అమూల్య సలహాలు ఇచ్చారు. 2002-05 మధ్య 'యూఎన్ మిలీనియమ్ ప్రాజెక్ట్'కు సహ-అధ్యక్షుడిగా పని చేసిన స్వామినాథన్‌ను నాటి రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాం చొరవతో రాజ్యసభకు ఎంపీగా నామినేట్ చేయబడ్డాడు.

నిష్కళంక ఆకర్షణీయ వ్యక్తిత్వం:

2022లో స్వామినాథన్ భార్య మీనా స్వర్గస్థులైనారు. వీరికి సౌమ్య, మధుర, నిత్య అనే ముగ్గురు కూతుర్లు ఉన్నారు. ప్రపంచ స్థాయి వ్యవసాయరంగ నిపుణుడిగా అందరి మన్ననలు పొందిన స్వామినాథన్ ఫలవంతమైన జీవితం నేటి యువతకు మార్గదర్శకం కావాలని కోరుకుందాం.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com